# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు: 8

సంపుటి: 2 సంచిక: 272 | ఆగస్టు 07, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# ఇప్పటివరకు ప్రజావాణికి అందిన దరఖాస్తులు 523940

## అందులో పరిష్కరించినవి 431348

## మిగిలినవి 92592



**హైదరాబాద్ :**
ఈ ఇప్పటివరకు ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల్లో సగానికి పైగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాలు ఇప్పించాలనే విజ్ఞప్తులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తు చేయని వారు కూడా ప్రజాభవన్కు వచ్చి అర్జీలు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు, కోర్టుల పరిధిలో ఉన్న అంశాలు మినహా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అన్ని విభాగాలు అక్కడికక్కడే పరిశీలిస్తున్నాయి.ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మ జ్యోతిభాపూలే భవన్ లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతోంది.

ఇక్కడి అర్జీ రాయటం రాని వాళ్లకు కూడా ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. అక్కడున్న సిబ్బంది అర్జీదారులకు సమస్యను తెలుసుకొని అర్జీ రాసిస్తారు. తమ సమస్యను ఏ విభాగానికి అందించాలో కూడా అధికారులు సాయం చేస్తారు. ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రజావాణిలో విభాగాల వారీగా ప్రత్యేక డెస్కును ఏర్పాటు చేశారు. రెవిన్యూ నుంచి తహసీల్దార్, డిప్యూటీ తహతీల్దార్, సీసీఎల్ఏ అధికారులు, పోలీస్ విభాగం నుచి సీఐ, డీఐజీ, డీసీపీ ర్యాంకు అధికారులు, హెల్త్ తో పాటు అన్ని సంక్షేమ విభాగాల నుంచి అడిషనల్ డైరెక్టర్ స్థాయి అదికారులు ప్రజావాణి డెస్క్ లలో అందుబాటులో ఉంటారు.

ఆరోగ్య శ్రీ జనరల్ మేనేజర్ అధ్వర్యంలో ఆరోగ్య శ్రీ డెస్క్ ఉంటుంది. అత్యవసర సేవల నిమిత్తం మెడికల్ హెల్ప్ డెస్క్, అంబులెన్స్ సిద్ధంగా ఉంటుంది. మహిళా బాధితులకు తోడుగా ఉండేందుకు సఖి వాహనం, పిల్లలకు బాలారక్ష అంబులెన్సు ఇక్కడే ఉంటాయి. దివ్యాంగుల అర్జీల స్వీకరణకు ప్రత్యేకమైన డెస్క్ ఏర్పాటు చేశారు. ధ ప్రాంతాల నుంచి తమ సమస్యలను, వినతులను చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలకు రూ. 5 కే భోజనం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ప్రజావాణి నోడల్ ఆఫీసర్ ఐఏఎస్ దివ్య, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి ఈ కార్యక్రమాన్ని దగ్గరుండీ పర్యవేక్షిస్తారు.

అర్జీదారులు ఇచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది.

పజావాణిలో ఇచ్చే ప్రతి దరఖాస్తును అక్కడే స్కాన్ చేస్తారు. రిఫరెన్స్ ఐడీ నెంబర్ నమోదు చేసి సంబంధిత విభాగానికి పంపిస్తారు. అర్జీదారుని ఫోన్ నెంబర్ కు ఆ పిటిషన్కు సంబంధించిన రిఫరెన్స్ ఐడీ నెంబర్ ఎస్ఎంఎస్ చేస్తారు.

గతంలో ఒకే అర్జీదారుడు రెండు మూడు సార్లు వచ్చే వారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య అభిప్రాయపడ్డారు. వీలైనంత వేగంగా సమస్యలు పరిష్కారమవుతున్నాయి. ఒకవేళ ఒకే అర్జీదారుడు ఒకే వినతిపై రెండు మూడు సార్లు ప్రజావాణికి వస్తే తెలిసిపోయేలా ఆన్లైన్ విధానం అమల్లో ఉంది. అర్జీదారు మొబైల్ నెంబర్ నమోదు చేయగానే తన పిటిషన్ స్కాన్డ్ కాపీ అక్కడ ప్రత్యక్షమవుతుంది. దీంతో ఆ విజ్ఞప్తి ఏ స్థాయిలో ఉందో అర్జీదారులకు తెలియజేసి పంపిస్తున్నాం..' అని చెప్పారు. ప్రజావాణిలో అర్జీదారులు తమ పిటిషన్ల స్టేటస్ను కూడా వెబ్ సైట్ ద్వారా తెలుసుకునే వీలుంటుంది. అందుకు వీలుగా సీజీజీ ద్వారా ప్రత్యేక పోర్టల్ ను ను ప్రభుత్వం డెవెలప్ చేయించింది. గతంలో ప్రభుత్వానికి అర్జీలు ఇచ్చేందుకు సామాన్యులు నానా తంటాలు పడేవారు. సెక్రెటేరియట్తో పాటు చాలా విభాగాల హెడ్ ఆఫీస్ లకు అనుమతి ఉండేది కాదు. అధికారులను కలిసి తమ విజ్ఞప్తులు అందించే వెసులుబాటు ఉండేది కాదు. కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు ప్రతి సోమవారం గ్రీవియన్స్ డే నిర్వహించేవారు. కానీ అక్కడికి వచ్చే వినతులను పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో చాలా జిల్లాల్లో గ్రీవియెన్స్ డే తూతూ మంత్రంగా మారింది. వేలాది మంది బాధితులు ప్రతి వారం గ్రీవియన్స్ సెల్ చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. జిల్లాల్లో పరిష్కారం కాని అర్జీలను రాష్ట్ర స్థాయిలో చెప్పుకునే వెసులుబాటు లేకుండా ప్రభుత్వం నియంత్రించింది. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన రెండో రోజు నుంచే ప్రజావాణి కార్యక్రమం అమల్లోకి వచ్చింది. 50 వారాలుగా (ఆగస్ట్ 6వ తేదీ నాటికి) ప్రజావాణిని ప్రభుత్వం నిరాటంకంగా నిర్వహించింది.



## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

### అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంత భాగాన్ని కొట్టేసిన హైకోర్టు..

హైదరాబాద్ : చిన్న పత్రికల్లో పని చేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది.. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016 లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది.. చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్ నగర్కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే. శ్రీనివాస రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం..

'చిన్న పత్రికల్లో పని చేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీ లుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు.. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది..

## నేడు అమెరికా పర్యటనకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ :ఈ నెల 7వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రవాస భారతీయ లీడర్లతో జరిగే మీట్ అండ్ గ్రీట్‌లి కార్యక్రమంలో పాల్గొంటారు.బేరింగ్ ఇతర రిపేర్లతో ఆలస్యం అవుతున్న ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వకాన్ని వేగవంతం చేసేందుకు అధునాతన బేరింగ్ మెషినరీ సమకూర్చేందుకు అమెరికా వెళు న్న మంత్రి.ఈ నెల 12న తేదీన.. ఓహియోలోని రాబిన్స్ టన్నెల్ బోరింగ్ మెషినరీ మ్యాన్ ఫ్యాక్చరింగ్ కంపెనీ సీఈఓ లాక్ హెూమ్ తో సమావేశంకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.





ఫిజి పార్లమెంట్‌లో ప్రసంగించి, పార్లమెంటు సభ్యులతో సంభాషించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



## ఎమ్మెల్సీ కవితతో కేటీఆర్ నేడు ములాఖత్..!

ఢిల్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఈ రోజు ములాఖత్ అయ్యారు..లిక్కర్ కేసులో 5 నెలలుగా తిహార్ జైలులో ఉన్న కవితను వారు కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు..ఆమె ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.. ధైర్యంగా ఉండాలని, కుటుంబంతో పాటు పార్టీ కూడా అండగా ఉంటుందని కేటీఆర్ సోదరి కవితకు భరోసా ఇచ్చారు..

# పిప్పిరికి నేడు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

- పాదయాత్ర హామీల అమలులో భాగంగా రూ. 20.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు
- ధరణీ, టీఎస్‌పీఎస్సీలను ప్రక్షాళన చేస్తానని పాదయాత్రలో ప్రకటించింది ఇక్కడే..!
- నెల రోజులు సాగిన పాదయాత్రతో ప్రత్యేక అనుబంధం ఏర్పరుచుకున్న భట్టి
- డిప్యూటి సీఎం పిప్పిరి పర్యటనకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



12లో

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రాజాకీయ ముఖ చిత్రాన్ని మార్చిన పీపుల్స్ మార్చ్

## తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ అని, వారి సేవలు చిరస్మరణీయమని ఎక్సైజ్. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించకుని కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వారి చిత్ర పటానికి మంత్రి జూపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు.. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.



## షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చేందుకు నిరాకరించిన బ్రిటన్?

న్యూఢిల్లీ ఆగష్టు 6 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చేందుకు బ్రిటన్ నిరాకరించిందని సమాచారం. ప్రస్తుతం ఆమె భారత్ లో ఉన్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం హసీనాకు ఆశ్రయం కల్పించడం కష్టతరమని బ్రిటన్ తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో హసీనా ఇక కొంత కాలం భారత్ లోనే ఉండనున్నారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల కోటా తీవ్ర ఘర్షణలకు దారితీసింది. అయినా ముస్లింలంతా ఒక్కటే అనే దేశంలో రిజర్వేషన్ల రచ్చ ఏమిటో?




తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రాజ్ భవన్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పక్కన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

# పైసా కొట్టు పహాని పట్టు

- పాల్వంచ తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది చేతివాటం
- పహానిలు కావాలా చేతులు తడుపవలసిందే ...

తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పడినటువంటి పాల్వంచ మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సత్యం పహానిలు కావాలని నిరుపేదలు తాసిల్దార్ కార్యాలయం వెళితే చాలు లంచం ఇవ్వందే పహానిలు ఇవ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు పేరుకి అతని పేరు సత్యం చేసేది మొత్తం అసత్యం.దీని ఇప్పటికైనా పై అధికారులు విచారణ చేపట్టి సత్యంపై మరి దీన్ని చేస్తున్నటువంటి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు




కోరుతున్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ ఆర్డీవో స్పందించాలని లేనియెడల పాల్వంచ మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు చూడాలి మరి ఏం జరుగుతుందో..

# గణేష్ పల్లి చేబర్తి రోడ్ మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన గుర్రాల చంద్రం ద్విచక్ర వాహనం మీద గణేష్ పల్లి నుండి చేబర్తి వస్తున్న క్రమంలో రైస్ మిల్ దాటిన తర్వాత డ్రాగన్ ఫ్రూట్ తోట పక్కన రోడ్డు మీదగా వెళ్తుండగా గణేష్ పల్లి నుండి బాబు అనే వ్యక్తి (28) గ్రామం పాములపర్తి అతివేగం గా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ద్విచక్రంపై వెళ్తున్న చంద్రంను ఢీకొనడంతో,చంద్రం కు తీవ్ర గాయాలయ్యాయి.చంద్రం యొక్క కుడి కాలు పూర్తిగా విరిగిపోయి కారులో చిక్కుకుంది.ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బాబు తప్పించుకుందామని కారులో ఇరుక్కున్న చంద్రం కాలు ను చూసుకోకుండా అక్కడ నుండి కార్ తీసుకుని పారిపోయాడు.సమాచారం తెలుసుకున్న మర్కుక్ మండల పోలీస్ శాఖ,ఎస్ఐ దామోదర్ సంఘటన స్థలానికి చేరుకొని బాబు ని గాలించి పట్టుకున్నారు.వెంటనే గజ్వేల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**- డిప్యూటీ కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి తో మేయర్ డిప్యూటీ మేయర్**




తెలంగాణ కెరటం జవహర్ నగర్ కాప్రా ప్రతినిధి ఆగస్టు 6: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి శుభ్రత అవినీతి శుభ్రపరిచే విధంగా అవగాహన కల్పిస్తూ జవహర్ నగర్ లో ఉన్నటువంటి మిషన్ భగీరథ ట్యాంకులను చెరువులను సందర్శించారు. వాటి శుభ్రతను వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,మున్సిపల్ పరిధిలోని పలు ఇళ్లల్లో నిర్మించుకున్న ఇంకుడు గుంతలను సందర్శించి వాటిపై కూడా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా.. ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, తో కలిసి మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, లావణ్య సతీష్ గౌడ్, ప్రేమల శ్రీనివాస్, మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో చిన్నచిన్న మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమేగాకశా

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6: వారికి శిక్షణ చేయూతనిస్తున్న వీ హబ్(డబ్ల్యూ ఈ హెచ్ యు బి)కు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి.తెలంగాణకు పెట్టుబడుల సాధించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం సమక్షంలో వీ హబ్‌లో పెట్టుబడులకు ఓ భారీ ఒప్పందం జరిగింది. ఫలిస్తున్న తెలంగాణ సీఎం అమెరికా పర్యటన తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికా



పర్యటన చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి%ా%భారీ పెట్టుబడులే లక్ష్యంగా పలువురితో భేటీ అవుతున్నారు.వివిధ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ పెద్దలతో ఆయన సమావేశమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారు. అలాగే ప్రవాసీయులతోనూ ఆయన సమావేశమయ్యారు. అమెరికా సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించి మాతృభూమి రుణం తీర్చుకోవాల్సిందిగా కోరారు. ఆయన ప్రయత్నాలు ఫలిస్తున్నాయి.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 6 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పర్యావరణ పరిరక్షణ, పరిసరాల శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మనిషి మనుగడకు మొక్కలు అవసరం.



ఎక్సైజ్. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6): భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో 75వ వన మహోత్సవం లో భాగంగా స్వచ్ఛద నం- పచ్చదనం లో భాగంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడిలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి సంరక్షించాలని, ప్రతి ఒక్కరూపది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. పచ్చదనం లోకి వెళ్తే ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు.అధికారులు పండ్ల మొక్కలను అధికంగా నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం



ఘట్కేసర్ - తెలంగాణ కెరటం ఘట్కేసర్ పట్టణంలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బస్ స్టాప్ వద్ద ఉన్న మంచినీటి ట్యాంక్ ని క్లోరినేషన్ చేశామని తెలిపారు. చిన్న చెరువు వద్ద ఉన్న మంచినీటి ట్యాంకును శుభ్రపరచి క్లోరినేషన్ చేయడం, ఎన్ ఎఫ్ సి నగర్, సీటులో ఉన్నటువంటి మంచినీటి ట్యాంక్ ను క్లీన్ చేసి క్లోరినేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ మాట్లాడుతూ అందరూ పరిశుభ్రంగా ఉండాలని అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం వలన డెంగ్యూ , మలేరియా వ్యాధులకు గురికాకుండా ఉంటారని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలికల విద్యార్థినులకు శానిటేషన్, మొక్కల పెంపకం ప్లాస్టిక్ నివారణ పై వ్యాసరచన, ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు చైర్ పర్సన్ ముల్లి పావని, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ చేతుల మీదుగా బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిల్లర్లు, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, ఎస్ హెచ్ జి నెంబర్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ ముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా పోలీసు సిబ్బంది శ్రమించాలి.

**- నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలి.**

**- జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర గౌరవ డి.జి.పి జితేందర్ కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా విశేష కృషి చేసిన సిబ్బందికి ప్రశంస పత్రాలను ఇచ్చి అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023 సంవత్సరం లో శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన హత్యా నేరానికి సంబందించిన కేసులో అప్పటి రామాయంపేట సిఐ చంద్రశేఖర రెడ్డి నేరాన్ని అన్నీ కోణాల్లో పరిశీలించి కోర్టు వారికి కేసుకు సంబందించిన అన్నీ సాక్షాదారాలను సమర్పించడం తో మెదక్ జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ ఫజల్ అహ్మెద్ కేసును వాదించి నిందితులకు జీవిత ఖైదు 20,000/- రూపాయల జరిమానా పడేలా చేశారని అన్నారు. అలాగే 2021 సంవత్సరంలో నిజాంపేట పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన ఒక నేరానికి సంబందించిన కేసులో అప్పటి తూప్రాన్ డి.ఎస్.పి కిరణ్ కుమార్ నేరాన్ని అన్నీ కోణాల్లో పరిశీలించి కోర్టు వారికి కేసుకు సంబందించిన అన్నీ సాక్షాదారాలను సమర్పించడం తో మెదక్ జిల్లా అడిషనల్ సెషన్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ కుమార్ కేసును వాదించి నిందితులకు జీవిత ఖైదు మరియు 1,50,000/- రూపాయల జరిమానా పడేలా చేశారని అన్నారు. నేర రహిత సమాజ ముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని తద్వారా శిక్షల శాతం పెంచాలని అన్నారు.

# సృష్టిలో "తల్లిని మించిన యోధులెవ్వరు" లేరు.



తెలంగాణ కెరటం నందిగామ మండల్ ప్రతినిధి ఆగస్టు 6 : ఈ సృష్టిలో తల్లిని మించిన యోధులు మరెవ్వరూ లేరని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ రామాభాయ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని చిన్నారులకు అన్నప్రసన్నం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సృష్టిలో తల్లిపాత్ర చాలా గొప్పదన్నారు.పిల్లలకు జన్మనిచ్చినప్పటి,తనువు చాలించే వరకు పిల్లల యోగ క్షేమాలు కోరుకునేది కన్నతల్లి మాత్రమే అని తెలిపారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను ప్రేమించాలి,వారి యోగ క్షేమాలు చూసుకోవాలని పలు సూచనలు,సలహాలను అందజేశారు.పలు కార్యక్రమాల్లో సిడిపిఓ నాగమణి,మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్,తహశీల్దార్ రాజేశ్వర్,మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,కుమారస్వామి,డైరెక్టర్లు అంజి యాదవ్,తుమ్మల నర్సింహ,మంకాల శ్రీశైలం,పసుల బుచ్చయ్య,ఆవుల శివ,శ్రావణ్,బంటారం మల్లేష్,రాజశేఖర్,వెంకట్ చారి,డల్లీ,రవీందర్,జిమ్స్ వైద్యులు,ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు,బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ నుండి కొండగల్ ఇన్వెక్టర్ శ్రీధర్ రెడ్డి కి ప్రశంసా పత్రం.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు 06) 2023లో శ్రీధర్ రెడ్డి సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్నప్పుడు ఒక హత్య కేసు చేధించి పరిశోధన అనంతరం చార్జ్ షీట్ వెయ్యడం జరిగింది. ఈ కేసులో వదోపవాదాలు విన్న సంగారెడ్డి న్యాయస్థానం నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి కి రాష్ట్ర డీజీపీ జితేంధర్ ప్రశాంసా పత్రం ఇచ్చి అభినందించడం జరిగింది. పరిగి పోలీస్ స్టేషన్ లో కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడినందుకు అప్పటి పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన డీకే లక్ష్మి రెడ్డి మరియు కొడంగల్ లో రాజా ఖాన్ బాలున్ని చంపినా నేరస్థునికి యావజ్జీవ కారాగార శిక్ష పడటం తో అప్పటి కొడంగల్ ఇన్స్పెక్టర్ %దీ%. శంకర్ కి కూడా రాష్ట్ర డీజీపీ ప్రశంసా పత్రం ఇచ్చి అభినందించడం జరిగింది.

# అచ్చంపేట పట్టణంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ కరపత్రాల విడుదల



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 11 తేదీన మాదిగ, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో జరిగే మహార్యాలీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, మాదిగ రాజకీయ నాయకులు ,ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా పెద్దలు అడ్వాకెట్ మస్తాన్, జిలకర సాంబాశివరావు, బి కామ్ బాల్ సాయిలు,ఎమ్మార్పియిస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీ%శీ% మాట్లాడుతూ సుదీర్ఘ మాదిగల కళ ఎస్సీ వర్గీకరణ పలించిన సందర్భంగా అచంపేట పట్టణంలో రాజకీయాలకు అతీతంగా ఈ నెల 11 వ తేదీన మాదిగలు, మాదిగ ఉపకులాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీకి అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు వేలాదిమంది పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో మాదిగ దండోరా నాయకులు బాల్ రాజు, రాజగోపాల్,మాశన్న, సుధాకర్,ఎమ్మార్పియిస్ మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్,ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు బర్పటి రాజు,మాదిగ ఉద్యోగులు రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అదనపు ఎస్పీ ( డి ఏ ఆర్) రియాజ్ హూల్ హక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానం పై పూర్తి అవగాహన ఉన్న జయ శంకర్ సార్ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు వ్రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారని, జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు.

తెలంగాణ ఉద్యమంలో సకల జనులను భాగస్వామ్యం చేయడానికి 'తెలంగాణ భావజాల వ్యాప్తి- ప్రజా ఆందోళనలు- రాజకీయ ప్రక్రియ'లకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాధాన్యత ఇచ్చారు. తన జీవితాన్ని తెలంగాణ ప్రజాశ్రేయస్సు కోసమే వెచ్చించి, హక్కుల ఉద్యమాలతో మమేకమై, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం ను సాధించడం లో ఆయన కృషి ఉందని తద్వారా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందుతున్నాయని అదనపు ఎస్పీ గారు కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన దానిని ఎలా అభివృద్ధి చేసుకోవాలో అనీ జయశంకర్ సారు కళలు కన్నారో దానిని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో మనమందరం భాగస్వామ్యులు కావాలని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, అర్ముడు రిజర్వ్ పోలీస్, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

- అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంత భాగాన్ని కొట్టిసిన హైకోర్టు..



చిన్న పత్రికల్లో పని చేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016 లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్ నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే. శ్రీనివాస రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం. 'చిన్న పత్రికల్లో పని చేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీ లుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది.

## కామ్రేడ్ బుగ్గన్న యాదవ్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కొప్పుల మహేష్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7 పరిగి రామ్ రెడ్డి పల్లి లో కామ్రేడ్ బుగ్గన యాదవ్ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సునంద యాదవ్ కుమారుడు తరుణ్ యాదవ్ మరియు తల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామిరెడ్డిపల్లి లో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బుగ్గన మీద రాసిన పాటను విడుదల చేసిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ పిఏసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి పీరంపల్లి రాజు నాయకులు గ్రామస్తులు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6: కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి ప్రొ.జయశంకర్. 1934లో డబ్ల్యూ జి ఎల్(డి) అక్కంపేటలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.తెలంగాణ సాధన కోసం ఎనలేని కృషి చేశాడు అని ఆయన సేవలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన పూజ్యులు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నిరంతర పోరాట యోధులు, తెలంగాణ ముద్దుబిడ్డ అని గుర్తు చేశారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారంటే కేవలం జయశంకర్ సార్ పుణ్యమే కానీ తెలంగాణ రాష్ట్రము ఏర్పడక ముందే 2012 మరణించారన్నారు. సిద్ధాంతం,ప్రచారం, ఉద్యమం అనే ముడు అంశాల ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరిచి ఉద్యమం ను ఉద్రిక్తం చేశారన్నారు, అలాగే 16 ఏట లోనే తెలంగాణ మాలి ఉద్యమంలో పాల్గొన వ్యక్తులలో ఏకైక వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మసూద్ హైమద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ త్రాగు నీటిని ఇంటింటికి చేరే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.

**- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం రెండవ రోజు మంగళవారం త్రాగునీటి వనరుల దగ్గర శుభ్రం చేయుట, క్లోరినేషన్, టెస్టింగ్ పనులను పర్యవేక్షించుటకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్వచ్ఛమైన మిషన్ భగీరథ త్రాగునీటిని పట్టణంలోని ప్రతి ఇంటికి చేరేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని 25 వ వార్డు మార్కెట్ యార్డులో నిర్మితమైన నీటి ట్యాంక్ కును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ట్యాంక్ ఎక్కి పరిశీలించిన కలెక్టర్ నీటి క్లోరినేషన్ శాతం, నీటి స్వచ్ఛత విలువలనుపరిశీలించారు.ట్యాంక్ ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తారని పరిశీలించారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా లీకేజి ఫిర్యాదు వస్తె వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రోజుకు ఎంత నీరు వదలాలి అనేది నియంత్రించాలని సూచించారు.అనంతరం పట్టణంలోని కోఆపరేటివ్ బ్యాంకు సందర్శించి రైతులకు సంబంధించిన రుణమాఫీ ప్రక్రియను పరిశీలించారు. బ్యాంక్ అధికారులు పెండింగ్ లేకుండా అర్హులైన వారికి రుణమాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఎంతమందికి రుణమాఫీ జరిగిందని ఇంకా ఎంతమందికి జరగాల్సి ఉంటుందని బ్యాంక్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, కో-ఆపరేటివ్ చైర్మన్ బండారు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు వెంట ఉన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమములో భాగంగా తేది: 06.08.2024 రోజున ఉదయము 10.30 ని. లకు సీ ఈ ఓ కార్యాలయములో ఆశిష్ సాంగ్వాన్, కలెక్టర్ %ు% జిల్లా మేజిస్ట్రేట్ కామారెడ్డి త్రాగు నీరు/వర్షపు నీటి సంరక్షణ విషయమై పర్యవేక్షించినారు, యం బీ ఆర్ ఫిల్టర్ బెడ్ దగ్గర ఫిల్టర్ బెడ్ ను శుభ్రము చేసి మరియు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయమని ఆదేశించినారు మరియు పెద్ద చెరువు దగ్గర బండ్ ప్లాంటేషన్ లో భాగంగా ఈత మొక్కలు నాటినారు చెరువు కట్టపై ఇరువైపుల ఉన్న ముళ్ళ కంచెలు, పిచ్చి మొక్కలు తొలగించుమని. ఆశిష్ సాంగ్వాన్, కలెక్టర్ %ు% జిల్లా మేజిస్ట్రేట్ కామారెడ్డి ఆదేశించినారు.ఈ కార్యక్రమములో ఆశిష్ సాంగ్వాన్,, కలెక్టర్ %ు% జిల్లా మేజిస్ట్రేట్, కామారెడ్డి, గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, చైర్ పర్సన్ పురపాలక సంఘము కామారెడ్డి ఉరుదొండ్ల వనిత రవి, వైస్ చైర్ పర్సన్ పురపాలక సంఘము కామారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి కామారెడ్డి కె.సుజాత, కమీషనర్, పురపాలక సంఘం కామారెడ్డి, ఎక్సైజ్ డిపార్టుమెంటు అధికార్లు, ప్రత్యేక అధికారులు, మునిసిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 6 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండల కేంద్రంలో గల టీఎస్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పరిసరాల శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్నూర్ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులకు బహుమతులను అందజేశారు..

## కొడంగల్ నూతన ఎస్ఐగా సత్యనారాయణ





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు 06) కొడంగల్ నూతన ఎస్సైగా జి.వి. సత్యనారాయణ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన భరత్ కుమార్ రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా సత్యనారాయణ భాద్యతలు చేపట్టారు. నూతన ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ.. కొడంగల్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు

## భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మార్వో భరత్ ను సన్మానించిన మల్లేష్ పటేల్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7 పూడూర్ మండల్ ఎంరో భరత్ ను మరియాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు సెంట్రల్ పిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ పూడూర్ మండల్ బీజేపీ అధ్యక్షులు రాఘవేందర్ కృష్ణ చారి సుభాన్ తదితరులు వున్నారు...

## ముక్కి పోయి, గడ్డలు కట్టిన రేషన్ బియ్యం సరఫరా.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ జిల్లా రామాయంపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పూర్వసరఫరాల రేషన్ బియ్యం నాణ్యత దిగజారింది. మండల పరిధిలో లక్ష్మాపూర్, తొనిగండ్ల గ్రామాలలోని ఒకే రేషన్ షాప్ లో ముక్కిన బియ్యం సరఫరా చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముక్కిపోయి, గడ్డలు కట్టిన, పురుగుల బియ్యాన్ని ఎలా తింటామని వాళ్ళ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రజల కోరుతున్నారు.

## పచ్చదనాన్ని పరిరక్షించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6: కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు 75,వన మహోత్సవ కార్యక్రమం చేపట్టారు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ పచ్చదనం పరిరక్షించే బాధ్యత మన అందరిదీ పరిశుభ్రత పచ్చ ధనానికి పౌరులు జీవితాంతం కట్టుబడి ఉండాలన్నారు అలాగే పర్యావరణ పరిరక్షణ మన గ్రామాలలో చెరువుగట్ల పైన కాలువగట్ల పైన వీరి వీరిగా మొక్కలు నాటాలన్నారు ఏడది 20 కోట్ల మొక్కలు నాటాల కార్యచరణ ప్రతి ఇంటిని ప్రతి ఊరును పచ్చదనంతో సింగరిద్దాం అని తెలియజేశారు మంగళవారం కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువులో దగ్గర నిర్వహించిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో, అటవీ శాఖ అధికారులు,పోలీస్,అంగన్వాడి మెప్మా, ఉద్యోగులు పాల్గొన్నారు



## తెలంగాణ కోసం పరితపించిన గొప్ప మేధావి జయశంకర్



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 6 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ అని పిట్లం మండల తహసిల్దార్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని పురస్కరించుకొని మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ దుస్థితిని తన రచనల ద్వారా తెలంగాణ ప్రజలకు అందించిన చరిత్రకారుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతల్, నవనీత, గోపాల్, జయశ్రీ తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై దామోదర్ ను సన్మానించిన సాయిరెడ్డి రాంరెడ్డి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఓ.దామోదర్ ను మర్కుక్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజు మర్కుక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి,పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ నేర నియంత్రణ కోసం పాటు పడుతూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఎస్సై మాట్లాడుతూ మండలంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని,సహకరించాలని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ అవగాహన కలిగి చట్టానికి అందరూ కట్టుబడి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమేష్ గుప్తా,శంకర్ రెడ్డి,మొర్సు కిషోర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,క్రాంతి కుమార్,సంజీవరెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి,ఆంజనేయులు,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ ను కలిసిన జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ నేతలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : తెలంగాణ మున్నూరు కాపు సంఘం అపెక్స్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మంగళవారం జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, బుగ్గారం జడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, సుధాకర్, శంకర్, లింగారెడ్డి, రమేష్, రాజ్ కుమార్, గంగారెడ్డి, సత్తన్న, గంగారాం, రవి, సంతోష్, మల్లేశం, మున్నూరు కాపు కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




తెలంగాణ కెరటం,ఆగస్టు 06 ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి ని ఘనంగా నిర్వ హించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స హ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా, తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనునిత్యం పరి తపించి, తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటి మాలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచి తన చివరి శ్వాస వరకు రాష్ట్ర సాధన దయంగా అలు పెరుగని పోరాటం జయశంకర్ చేశారు అని కీర్తించినారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమంలో వారు అందించిన పోరాటస్ఫూర్తి అజరామరమైనదని కొని యాడారు. నేటి విద్యార్థులు, యువత, మేధావి వర్గం ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ సభ్యులు సత్య నారాయణ, ఆదిలాబాద్ జిల్లా స్టూడెంట్స్ కన్వీనర్ రాహుల్, బహుజన్ ముక్త్ పార్టీ జిల్లా నాయకులు సాగర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, గుంలపూర్, మోహన్ రావుపపేట్, చిన్న మెట్పల్లి, మాదాపూర్, పైడిమడుగు, జోగిన్ పల్లి, సర్పరాజ్ పూర్, ధర్మారం, ఐలాపూర్, యూసఫ్ నగర్ గ్రామాల్లో పది లక్షల అరవై నాలుగు వేల ఐదువందల రూపాయల విలువ గల 36 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, వనతడుపుల అంజయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ వార్డు ప్రజలకు ఇంటింటికి గులాబీ మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నిలువ ఉన్న నీటిని తొలగించాలని అన్నారు. నీటి నిలువల వల్ల దోమలు తయారై డెంగ్యూ,.మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, వార్డు ఇంచార్జ్ మెప్మా సీఈఓ గంగారాణి, ఆర్పి వసంత రాజ్ కుమార్ స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: మక్తల్ ఎస్ఐ 2 ఆచారి.




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి సమాజంలో అసాంఘిక శక్తులు, అల్లరి మూకల నుండి ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ2 ఆచారి తెలిపారు. మంగళవారం సాయంత్రం మక్తల్ టౌన్ లో, సమస్యాత్మక గ్రామమైన జక్లేర్ లో మక్తల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు గ్రామాలు పట్టణాలలో ప్రశాంత వాతావరనం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిత్యం కృషి చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మక్తల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకొని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిఐ లు రోషన్, రాజు, మక్తల్ పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తది తరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం సంరక్షించాలని ఆర్మూర్ ఆర్డిఓ కు వినతి పత్రం



తెలంగాణ కెరటం ఆర్మూర్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6 : చుండూరు కారంచేడులో దళితులపై జరగిన అమానుషంగా జరిగిన దాడి, దానికి విరుద్ధంగా ఉవ్వెత్తున జరగిన ఉద్యమం. ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి 1989లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ (పిఓఏ) చట్టం రూపొందించిన విషయ విధితమే. ఇటీవల బీజేపీ కేంద్ర ప్రభుత్వం 2024 జూలై 1 నుంచి మూడు నూతన క్రిమినల్ చట్టాల్ని అమల్లో పెట్టింది. అప్పటి నుంచి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టం మన కోసం నిలిచిపోయిందన్నారు. కావున పార్లమెంటులో ఎస్సీ ఎస్టీ చట్టంలో సవరణ కోసం తక్షణమే బిల్లు ప్రవేశపెట్టాలి లేదా ఆర్డినెన్సను జారీ చేయాలని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం (ఏఐఏయూఎస్) జిల్లా అధ్యక్షుడు మూగ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఇంతేకాదు సమర్పించిన ఆ డిమాండ్ పత్రంలో పేర్కొంటూ కొన్ని రాష్ట్రాల్లో నేరస్తులకు హైకోర్టు ఎస్సీ ఎస్టీ చట్టంలోని సెక్షన్ 18 %ఆ 18(ూ%) కి విరుద్ధంగా ఎన్టిసిపెట్రి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ఐతే నూతనంగా తీసుకొచ్చిన మూడు (బి.ఎన్.ఎస్, బి.ఎస్.ఏ ల్), బి.ఎన్.ఎస్.ఎస్ లోని సెక్షన్ 482లో అట్రాసిటీ యాక్ట్ జోడిస్తే హైకోర్టుకు బెయిల్ ఇవ్వరాదని, ఐతే దీనిని జోడించాలని తాము కోరుతున్నా మన్నారు. మంగళవారం జిల్లా నిజామాబాద్ ఆర్మూర్ ఆర్డిఓ కార్యాలయానికి ఏ.ఐ.ఏ.యు.ఎస్ బృందం వెళ్లి ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఆ టీంలో ఏ.ఐ.ఏ.యూ.ఎస్ రాష్ట్ర నాయకులు శెట్పల్లి నారాయణ, బుగ్గల దర్మపూరి, అర్చన గంగాన్న, జనర్దన్ రాము, మోచి సాయిరాం, సిపిఎం ఎల్లన్నా, పల్లపూ వేంకాటేష్, జర్నలిస్టులైన సామ్రట్ అశోక్, మోర్తాడ్ మండల యువ నాయకులు అంగూళీ మాలజీ, మామిడి రాజు తదితర్లు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా మోడల్ అంగన్వాడి కేంద్రాలు




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మంగళవారం నరసాపురం మండలం రెడ్డిపల్లి లోని మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ రెవిన్యూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధ్బంగా అంగని వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడి లో ఇచ్చే గుడ్డు నాణ్యత ను స్వయంగాపరిశీలించారు,రప్రి స్కూల్ పిల్లల హాజరు, గర్భిణిలు, బాలింతల హాజరు నమోదు లు ,ఎం హెచ్ టి ఎస్ మొబైల్ యాప్ లో పరిశీలించారు. అంతే కాకుండా అంగనీ వాడి కేంద్రములో ఉన్న పిల్లల,ఎత్తుల,బరువులు స్వయంగా పరిశీలించారు. ఎన్ హెచ్ టి ఎస్ మొబైల్ యాప్ లో, లోప పోషణ ఉన్న పిల్లలు ఎవరు ఉన్నారో యాప్ లో చెక్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి అడిగారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు నమోదు చేయాలని సర్వే లోని తేడాలు ఉ ఒడరాదని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు, మరియు గ్రామాలలో ,గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగష్టు 06 : బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మరణించిన పలువురి మృతికి సానుభూతిని తెలుపుతూ, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించారు. వడ్లూర్ గ్రామానికి చెందిన పులి శ్రీనివాస్, గూడెం గ్రామానికి చెందిన మహంకాళి దుర్గయ్య అనారోగ్యంతో మరణించగా, బేగంపేట్ గ్రామానికి చెందిన రాగి రవి సౌదీ అరేబియా లో మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పులి సంతోష్ గౌడ్, రమేష్, గూడెల్లి శ్రీకాంత్, పర్శ సంతోష్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జైన మత గురువు పాడే మోసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి....



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి భారత దేశంలో నీ జైన మతస్థుల అయిదవ గురువులు,ఆరాధ్య దైవం,కూన్సి శివారులోని జైన్ మందిర్ జగత్ గురువులు శ్రీ విజయరాజ్ తిలక్ సురుజి అంత్యక్రిల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి పాల్గొని వారి యొక్క పాడిన మోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి మహా గొప్ప గురూజీ మన నియోజకవర్గం (కృష్ణా మండలం కున్సి గ్రామంలో) జన్మించడం ,గురువు పార్థీవ దేహాన్ని మోయడం నా జన్మ దణ్యమైనదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఇట్టి అంత్యక్రియల్లో మాగనూరు,క్రిష్ణ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గురూజీ అభిమానులు తదితరులు పాల్గోన్నారు

# కర్రెమ్మ దేవి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం చెగుంట గ్రామంలో శ్రీ కర్రేమవ్వ దేవి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం కర్రేమవ్వ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షములతో గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో కళకళలాడాలని వారు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గోన్నారు....

# పుట్టినరోజు సందర్భంగా మిత్రులతో కలిసి, తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న "వడ్ల నందు"



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 7 తన పుట్టినరోజు సందర్భంగా మిత్రులతో కలిసి, కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు", మరియు ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ శరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, యాదగిరి, లక్ష్మణ్, విజయ్ విజయవంతం చేయడం జరిగింది...

# ప్రతి ఒక్క ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి..



కీసర - తెలంగాణ కెరటం నాగారం పురపాలక సంఘ పరిధిలో "స్వచ్ఛదనం-పచ్చదనం"కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులోని గోపికృష్ణ కాలనీ నందు (దాయరా కుంట కట్ట పక్కన) త్రాగు నీటి సరఫరా, క్లోరినేషన్,ఇంకుడు గుంతల నిర్మాణాల కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరా అంతరాయం కలగకుండా చూసుకోవాలని, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణలు చేసుకోగలరని తెలియజేశారు. దయారా కుంట కట్టను పరిశీలించడంతో పాటు కట్ట నందు వనమహోత్సవంలో భాగంగా చెట్లను నాటడంతోపాటు గోపికృష్ణ కాలనీ నందు ఇంకుడు గుంతను తొవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిస్టిక్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ రేవతి మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 20వ వార్డు కౌన్సిలర్ అన్నమరాజు సుమిత్ర, 18 వ వార్డు కౌన్సిలర్ పంగా హరిబాబు,19 వ వార్డు కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, నాయకులు అన్నమరాజు సురేష్, నర్సింగ్ ఆఫీసర్లు, ఆశ వర్కర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన చేస్తాం

తెలంగాణ కెరటం, ఆగస్టు 05, మందమర్రి మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి. సింగరేణి ఏరియా స్పోర్ట్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు ఎండి అక్బర్ అలీ చిట్టి మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత నెల 9వ తేదీ నుండి ఏరియా స్పోర్ట్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు మహిళా కార్మికులను కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ విధుల్లోకి తీసుకోవడం లేదని వెంటనే వారిని తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో పనిచేస్తున్న వారిని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ నా మనసులో ఉన్నారంటూ పాత కాంట్రాక్ట్ దగ్గరికి వెళ్ళమని వారిని బెదిస్తున్నాడని మండిపడ్డారు సింగరేణి పరిధిలో కాంట్రాక్టర్లు మారినప్పటికీ కాంట్రాక్టు కార్మికులు అలాగే ఉంటారని ఆయన గుర్తు చేశారు వారిని వీధుల్లోకి తీసుకోకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అమలుకై పిలుపునిచ్చిన ప్రజాయుద్ధనౌక గద్దర్ తొలి వర్ధంతి



తెలంగాణ కెరటం ఆర్మూర్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6 : రాజ్యాంగం మహోన్నతమైన లక్ష్యాలతో రచించబడిందని కానీ దానిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించలేదు, వివరించలేదు, చదివించ లేదన్న విషయాన్ని తెలియ జేసిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ మాటల్ని గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు మార్క్స లెనిన్ మావో సిద్ధాంత బాటలో నడిచిన గద్దర్ తదనంతరం పూలే అంబేడ్కర్ భారత రాజ్యాంగం దారిలో ఉద్యమిస్తు తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముగా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా నిజామాబాద్ ఆర్మూర్ చౌరస్తా బాబాసాహెబ్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దరన్న తొలి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్, కళాకారుడు సామ్రాట్ అశోక్ మాట్లాడుతూ గద్దర్ ఓ గొప్ప కవి, విశ్వ కళాకారుడిగా ఎదుగుతూ భారత దేశంలోని ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని సాధించడమే ఆయన ఆశయమని ప్రకటించుకున్న విషయాన్ని మార్చిపోవద్దన్నారు. ఐతే ఆయన చివరి దశలో దేశీయ బౌద్ధం, అంబేద్కరిజం, భారత రాజ్యాంగం లక్ష్యాల విలువల అంతిమ లక్ష్యాన్ని సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఏయుఎస్ మండల నాయకులు మోచి సాయిరాం, అంగులి మాలజీ, మామిడి రాజు తదితరులు గద్దర్ కు జోహార్లు పలికారు.

# చట్ట యతిరేకమైన పనులు చెయ్యవదద్దు అవగాహన సదస్సు నిర్వహించిన: ఎస్సై రవి గౌడ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు06) వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.సి యస్.టి అట్రాసిటి కేసుల గురించి చట్టం యొక్క స్వభావం గురించి తెలియజేయడం జరిగింది మరియు ఊరిలో అందరు అన్నదమ్ముల్ లాగా ఐక్యతతో కలిసి మెలిసి ఉండాలి ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ అనేది తారతమ్యం చూపించవద్దు అదే విదంగా గతంలో పాతకాలం లో ఉనట్టువంటి కట్టుబాట్లను మారుతున్న కాలంలో పనికి రావు కాబట్టి ఈపుడున్న కాలంలో అందరు సమానమే అందరు ఐక్యతతో ఉండి అన్న తములగా కలిసి ఉండి ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ అనేది చూపించవద్దు అలాగే ఒక కులం వారు ఇంకొక కులం వారిని కులం పేరు పెట్టి దూషించి గర్షనలకు దిగవద్దు ఒకవేళ దిగితే చట్టపరముగా కటినమైన చర్యలు ఉంటాయి. గ్రామాలలో ఈ విదముగా కేసులు అయి ప్రజాశాంతి కి బంఘం కలుగుతుంది. కాబట్టి ఇటువంటి చట్ట యతిరేకమైన పనులు చెయ్యవద్దని చట్టపురమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ప్రభుత్వం మారినా అభివృద్ధి శూన్యం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : ప్రభుత్వం మారి ఎనిమిది నెలలు గడుస్తున్నా, అభివృద్ధి మాత్రం శూన్యమని ఎమ్మెల్యే డాక్టరు కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లడుతూ తెలంగాణ సాధన కోసం ఎన్నో సార్లు రాజీనామాలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు పదవులు ముఖ్యం కాదని, తెలంగాణ అభివృద్దే ముఖ్యమని అన్నారు. మొన్నటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రతీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబ్జెక్టు పైనే మాట్లాడితే, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్న తీరు చూస్తే వారికీ సబ్జెక్టు లేదు, ఆబ్జెక్ట్‌హూలేదన్నారు. మహిళా ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడడం బాధాకరమని, ఎమ్మెల్యేలను దూషించే విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. బడ్జెట్ లో రైతు బంధు, రైతు భరోసా ఊసే లేదని, 40 నుండి 50శాతం మంది వరకు రుణ మాఫీ కాలేదని, 31 వేల కోట్ల జాడే లేదని, 1.50 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ప్రశ్నిస్తే పోలీస్ వ్యాన్ ఎక్కిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రోజుకో మర్డర్, మానభంగం, రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. గత 10 ఏళ్లలో ఇలాంటివి జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ కూడా బడ్జెట్లో లేవని, పని చేతగాని వారే తిట్లపురాణం చేస్తారని, తిట్లు అబద్దాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెలదీస్తుందన్నారు. పట్టణంలోని 100 పడకల ఆస్పత్రిలో డయాలిసిస్ మిషన్లు పెంచామని, ఆస్పత్రి త్వరలో పూర్తయి ప్రజలకు వినియోగంలోకి రానున్నదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మైనారిటీ సీనియర్ నాయకులు ఫహీం, మొలుమూరి రాజ్ మురళి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, వనతడుపుల అంజయ్య, నాయకులు మోహన్ రెడ్డి, బట్టు సునీల్, రాజా మురళి, అథిక్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని అపరిచితులను ఎవరిని నమ్మొద్దు

## - మర్కుక్ మండల ఎస్సై దామోదర్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామాన్ని సందర్శించిన మర్కుక్ మండల ఎస్సై ఓ.దామోదర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రవల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు. అదేవిధంగా గ్రామ యువకులకు గంజాయి,ఇతర మత్తు పదార్థాల జోలికి పోవొద్దని హెచ్చరించారు. గ్రామంలో పేకాట గురించి తెలిసినచో స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపవలసిందిగా చెప్పారు. బీహార్ మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డులను సేకరించి పోలీస్ స్టేషన్లో సమర్పించాల్సిందిగా తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు ఓటిపి,ఇతర సమాచారం తెలుపకూడదని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినటువంటి రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రైతులకు అపరిచితులు ఫోన్ కాల్ చేసి వ్యవసాయ అధికారులమని, బ్యాంక్ మేనేజర్ అని,ఓటీపీలు చెప్పాలని అడగడం జరుగుతుందని,దాని ద్వారా ప్రజలు మోసపోయే అవకాశం ఉందని అన్నారు.కాబట్టి ప్రజలు వాటిని నమ్మకూడదని,సంబంధిత అధికారిని సంప్రదించిన తర్వాత ఓటీపీలు చెప్పాలని ఎస్సై దామోదర్ ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సందడి చేసిన యూట్యూబర్ సెలబ్రిటీలు







తెలంగాణ కెరటం,వేములవాడ :వేములవాడలో క్రెజీ ప్యాషన్ మేన్స్ వేర్ ప్రారంభం కోసం మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నుండి యూట్యూబర్లు వేములవాడ కి వచ్చి సందడి చేశారు,ఈ సందర్బంగా యూట్యూబర్స్ మాట్లాడుతూ మా స్నేహితుడి ప్రేమ్ మేన్స్ వేర్ ఓపెనింగ్ కోసం మరియు చందుర్తి మండలం కిష్టంపేట బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడి పుట్టినరోజు వేడుక కోసం వేములవాడ వచ్చామని చెప్పసాగరు, సోషల్ మీడియా ద్వారా యూట్యూబ్ ఛానల్ ద్వారా వచ్చిన డబ్బుని సామాజిక సేవలకు ఉపయోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు లక్షల్లో మాకు ఫాలోవర్స్ ఉన్నారంటే కారణం సోషల్ మీడియా అని చెప్పారు, సామజిక సేవాలు చేస్తూ ఫాలో వర్స్ పొందామని చెప్పుకొచ్చారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి దీవెనలు మాకు ప్రసాధించాలని, వేములవాడ ప్రజలంతా ఆ రాజన్న దీవెనలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామని చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమం లో కిష్టంపేట మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు, చందుర్తి మండలం బీజేపీ ఉపాధ్యక్షులు కార్తీక్, బీజేపీ నాయకులు గణేష్, రామోజీ, పవన్, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మందమర్రి పట్టణ కార్యవర్గ సమావేశం



తెలంగాణ కెరటం, ఆగస్టు 05, మందమర్రి మందమర్రి పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఆరు ముళ్ళ పోషం, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ గారు పాల్గొన్నారు ఈ యొక్క సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగినది మందమరి పట్టణంలో స్టేషన్ రోడ్డు ను వెడల్పు చేయాలని, మందమరి రైల్వేస్టేషన్లో పలు రైలు నిలిపేటట్లు , రామన్ కాలనీ నుండి రైల్వే స్టేషన్ కి రోడ్డు వేయాలని, పట్టణంలో ఉన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో మహిళలకు 2500 రూపాయలు, కొత్త రేషన్ కార్డులు, అర్హులైన అందరికీ డబుల్ పెన్షన్, ఊరు మందమరి లో బ్రిడ్జి నిర్మించాలని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని , సింగరేణి స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానమైనటువంటి 40 వేల ఉద్యోగాలు కల్పించాలని, ఇంకా వివిధ సమస్యలపై ఈ యొక్క సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది, పై సమస్యలపై భారతీయ జనతా పార్టీ మందమరి పట్టణ కమిటీ ముందుండి పోరాటం చేస్తుందని తెలియజేయడం జరిగినది ఈ సమావేశంలో జైపూర్ పట్టణ ఇన్చార్జి మల్యాల రాజమల్లు, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రామ టెంకి దుర్గరాజు ,పట్టణ ఇన్చార్జి నరేష్, మహిళా అధ్యక్షురాలు మల్యాల పార్వతి, ప్రధాన కార్యదర్శి చిట్ల స్వప్న, పట్టణ నాయకులు తుపాకుల శ్రీనివాస్, రామ్ కిష్టయ్య, ములుమూరి రమేష్, దాసరి వినోద్, భూత్ అధ్యక్షులు, యం మంగ, దోనుగు ప్రియాంక,ప్రవళిక, పారిపెల్లి శ్రీనివాస్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్రస్వామి నక్షత్ర దీక్ష స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఆగస్టు 06 (తెలంగాణ కెరటం ప్రతినిధి) హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో కొలువైన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ వీరభద్ర స్వామి వారి నక్షత్ర దీక్ష స్వీకరించారు. మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దీక్ష స్వీకరించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా కొత్తకొండ లోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో 27 రోజులపాటు నక్షత్ర మాల అలంకరణ జరుగుతుంది. గత శాసనసభ ఎన్నికల సమయంలో దేవాలయాన్ని సందర్శించిన పొన్నం ప్రభాకర్, శాసన సభ్యుడిగా విజయం సాధించాలని శ్రీ వీరభద్ర స్వామిని వేడుకుంటూ, నక్షత్ర మాల దీక్ష తీసుకుంటానని అన్నారు. హుస్నాబాద్ శాసనసభ సభ్యునిగా ఘన విజయం సాధించి, రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొందారు. దేవుడి మొక్కు తీర్చుకునేందుకు దీక్ష తీసుకొని 27 రోజులు దేవాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా ధైర్యాన్ని, మనో ఛలాన్ని ఇవ్వాలని కోర మీసాల శ్రీ వీరభద్ర స్వామిని వేడుకుంటున్నాను అన్నారు.

## రామన్నపేట గ్రామంలో అలరించిన స్వచ్ఛ ధనం పచ్చదనం




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, కారోబార్, స్వయం సహాయక గ్రూపు మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, దళిత సంఘాల యువకులు, ఉపాధి హామీ కూలీలు,గ్రామ యువకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు రవి, శోభన్, పిప్పెర లింబాద్రి, మాజీ సర్పంచ్ సాయన్న, పలువురు కాంగ్రెస్ నాయకులు సైతం గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా స్వచ్ఛదనం పచ్చదనం పై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామంలోని ప్రాంతాలలో మొక్కలు నాటారు, చెత్త చేదారం తొలగింపజేశారు. పచ్చదనం పచ్చదనం కార్యక్రమాన్ని సమితిగా ఆలరింప చేసేలా చేపట్టి కొనసాగించారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన

### – జ్యోతి స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు మంద పాండు



దుబ్బాక:ఆగస్టు06,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట లో ఇటీవల కాస్త సాయి మాస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని జ్యోతి స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు మంద పాండు వారి కుటుంబనికి 50.కిలోల బియ్యం, ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షులు గోపి.నరేష్,కస్తీ రమేష్, కస్తి కుమార్,తడుక .బాలనర్సయ్య, వేముల శీను, ఇనుప.బాబు, నాయిని.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న బారెగూడ గ్రామం


**ఎన్నికల సమయంలో ఓట్లు అడగరానికి నాయకులు ప్రతి ఇంటికి వస్తారు కానీ ఎన్నికల్లో గెలిచిన తరువాత ఓటర్ల బాధలు పట్టించుకోరని గ్రామస్థులు అగ్రహణ వ్యక్తం చేస్తున్నారు.నాయకుల ఇంటి చుట్టూ ప్రజలు ఎన్ని సార్లు తిరిగినా పట్టింపులేకుండా వ్యవహరి స్తుంటారని విమర్శిస్తున్నారు.ప్రజా సమస్యలను గ్రామ సమస్యలను పట్టించుకోకుండా నాయకులు వారి స్వలాభం కోసమే పని చేస్తున్నారని వాపోతున్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో కొన్ని గ్రామాలలో తరాలు మారినా తలరాతలు మాత్రం మారడం లేదు.ఎలక్షన్లలో ఎందరో నాయకులు వస్తుంటారు కాని కొన్నిగ్రామాలలో సమస్యలు పరిష్కారం కోసం ఏళ్లకు ఏళు ఎదురుచూస్తున్నారు. పార్టీలు మారినా, పాలకులు మారినా పేద ప్రజల తలరాతలు మారడంలేదు**



తెలంగాణ కెరటం, ఆగస్టు 06: కౌటాల కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానెపల్లి మండలానికి 6 కిలోమీటర్ల దూరంలో డబ్బా గ్రామ పంచాయతీ బారెగూడ గ్రామంలో సంవత్సరాలు దాటినా రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో 160 కుటుంబాల ప్రజలు నివ సిస్తున్నారు కానీ నీటి సౌకర్యం లేక, రోడ్డు సౌకర్యం లేక చాలీచాలని బ్రతుకులతో, మారుమూల ప్రాంతంలో, బిక్కు బిక్కు మంటూ జీవనం గడుపుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోడ్డుకు పోవా లంటే కాలినడకన వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువు కునేందుకు విద్యార్థులు డబ్బా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు కాలినడకన చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాలినడకన చేరు కోవాల్సి ఆ ఒక్క రోడ్డు చెడిపోయి ఉండగా గత పాలకులు అధికారులు పట్టించుకోక అధ్వానంగా మారడంతో ఆ రొడ్డును పంట పొలాలకు కబ్జాలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని ఆందోళన చెందుతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులు బురదలో దిగబడుతూ కాలినడకన చదువు కునేందుకు వెళుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులు తమ పేద ప్రజలకు మాయమాటలు చెప్పి, దొంగ హామీలు ఇచ్చి, గెలిచాక కనీసం గ్రామానికి వచ్చి చూసే నాయకులే దిక్కు లేరని చెబుతున్నారు.కానీ కొంత మంది రాజకీయ నాయకులకు బానిసలుగా మారి వాళ్ళా జండా లు మోస్తూ కండువాలు బుజాన వేసుకోని తిరుగుతు న్నారు కానీ ఒక్క నాయకుని వద్దకు పోయి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అంగీత జ్ఞానం కలిగిన ఎ ఒక్కరూ లేరు కానీ, ఫ్రీగ వచ్చిన కండవాలు వేసుకోని తెగ పిలౌతున్నారని పలువురు విమార్శలు గుప్పిస్తున్నారు


ఉన్నతాధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు. చెప్పినా రోడ్ల మంజూరు చేయకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో గ్రామం నుంచి ఎడ్ల బండ్లు, ఆటోలు, బైకులు బయటికి వెళ్లలేని దుస్థితి దాపురించిందని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామం నుంచి బస్సు లేదా ఆటో కోసం రోడ్డు కు పోవాలంటే కాలిడకన వెళ్లాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు, పాలకులు స్పందించి రోడ్లు బాగుచేయా లని గ్రామస్థులు కోరుతున్నారు.

## వర్షాకాలం వస్తే తప్పని తిప్పలు



గత 15 రోజుల నుండి ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని అంతర్గత రోడ్లు మొత్తం బురద మాయం అయినాయి. గత ప్రభుత్వం గల్లి గల్లి కి సెమెంట్ రోడ్లు వేయించినది కాని మా గ్రామంలో మాత్రం రోడ్ల ఉసే లేదు. పిల్లలు బడికి వెళ్ళాలంటే మోకాల లోతులో దిగి నడవాల్సిందే. వృద్దులకు, గర్భిణీలకు ఏదయినా అత్యవసరముంటే ఎడ్ల బండి మీదా తీసుకు వెళ్ళల్సిన పరిస్థితి ఉంది. ఇగ మంచినీటి,కరెంటు సమస్య అయితే ఉండనే ఉన్నది, చీకటి అయితే తెల్లారే వరకు దోమలతో పెద్ద సమస్యగా మారింది. వర్షాకాలం వస్తె తప్పని తిప్పలు

## మా పై ఎందుకు వివక్ష



స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసి ఇప్పటి వరకు ఎందరో రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు మారిన మా గ్రామానికి కనీసం రోడ్డు, తాగు నీటి విద్యుత్ సౌకర్యాలు కల్పించలేదు అంటే మా పై అధికారుల దృష్టి ఏ విధంగా ఉందో అర్ధం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు,ప్రజా నాయకులు స్పందించి మా గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పించ కుంటే జిల్లా పాలనాధీకారి దృష్టికి తీసుకెళ్తాము.

– ప్రకాష్, బారెగూడ

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన మద్దూరు ఎస్సై మహబూబ్.




తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(6) మద్దూరు మండల ఎస్సై గా మంగళవారం రోజున మహబూబ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## దేవునిపల్లీ విశ్వబ్రాహ్మణ సంఘం లో జయశంకర్ సార్ జయంతి వేడుకలు




తెలంగాణ కెరటం 06 ఆగస్టు కామారెడ్డి ప్రతినిధి ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఆరు దశాబ్ధాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మన విశ్వకర్మ ముద్దు బిడ్డా ఆచార్య శ్రీ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా విశ్వ బ్రాహ్మణసంఘం లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వడ్ల వెంకటరమణ కార్యదర్శి లింబాద్రి కోశాధికారి మురళి గౌరవ అధ్యక్షులు రాములు చారి ఉపాధ్యక్షులు రమేష్ కార్యవర్గ సభ్యులు కాంతం రాజు బాలరాజు రాములు బ్రహ్మం ఉమేష్ రాజు. శంకర్ బ్రహ్మచారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తనకు మూడేళ్ల జైలు శిక్ష విధింపు.

### – ఎల్బినగర్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసు.

మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 6 (తెలంగాణ కెరటం) ఎల్బినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరవై ఏళ్ల ఒక వ్యక్తి ఒక మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన కేసులో నిందితుడు సంగెపు హనుమంతరావు (60) బీమవరం, కృష్ణా జిల్లాకు చెందినవాడని, పోక్సో చట్టం ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని మంగళవారం దోషిగా నిర్ధారించారు.ఈ కేసులో నిందితుడికి మూడేళ్ల మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, 5వేల రూపాయలు జరిమానా, బాధితురాలికి ఒక లక్ష నష్టపరిహారం అందించాలని తెలిపారు.

## జంక్షన్ లలో అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### – కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన యువజన నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : కోరుట్ల పట్టణంలోని డివైడర్స్, జంక్షన్ లలో స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాధన అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరుట్ల యువజన నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాధన అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు తెలిపారు. ఇకనైనా జంక్షన్, డివైడర్లలో విగ్రహాలు ఏర్పాటు చేయాలని, రోడ్డు వెడల్పులో తొలగించిన తెలంగాణ తల్లి, ఇతర విగ్రహాలను తిరిగి పునర్నిర్మించి కూడళ్లలో వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్, యువజన నాయకులు జాల వినోద్, రుద్ర విగ్నేష్, చిత్తారి ఆనంద్, జక్కుల ప్రవీణ్, గుండేటి సంజీవ్, పల్లికొండ వెంకటేష్, గుండేటి సాయికుమార్, అభిషేక్, శ్రావణ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ లో మిషన్ భగీరథ ఫిల్టర్ హౌస్ ను సందర్శించి పరిశీలించిన బోధన్ ఎమ్మెల్యే, ఆర్మూర్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఉర్దూ అకాడమీ చైర్మన్, జిల్లా డిసిసిబి చైర్మన్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందించే మిషన్ భగీరథ ఫిల్టర్ హౌస్ ను బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, జిల్లా డి.సీ.సీ.బీ. చైర్మన్ రమేష్ రెడ్డి మంగళవారం రోజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాఎమ్మెల్యేలు, చైర్మన్లు, కలెక్టర్ మాట్లాడుతూ ఫిల్టర్ హౌస్ వద్ద నియోజకవర్గ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించేలా, ఏమైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించి, తాగు నీటిని ఇంటింటికి అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి, బోల్లక్ పల్లి గ్రామాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 6 కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బండపల్లి మరియు బోల్లక్ పల్లి గ్రామాలలో గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్ దేవి సింగ్ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న (అగ్రికల్చర్ ఏడి) ఆధ్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి సింగ్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో శానిటేషన్ మరియు వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ మొదలైన పనులను ఆయన పరిశీలించారు. రెండు గ్రామాల గ్రామపంచాయతీలను అయన తనిఖీ చేశారు. గ్రామాలలో పరిశుభ్రత పనులను వేగవంతం చేయాలని ఆయన గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామ పెద్దలు తదిరులు పాల్గొన్నారు.

# కృష్ణజివాడి లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం





తెలంగాణ కెరటం 06 ఆగస్టు తాడ్వాయి,ఎల్లారెడ్డి ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ రాజారామ్ కృష్ణాజివాడి గ్రామంలో తాగునీరు ఆర్వోస్టింగ్, క్లోరినేషన్, పనులను పరిశీలించారు, రెండవ రోజు,స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో కృష్ణాజి వాడి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రాథమిక వైద్య శాల సిబ్బంది అంగన్వాడి ,ఆశ వర్కర్ మరియు డ్వాక్ గ్రూప్ మహిళలు పారిశుద్ధ పనులను చేశారు పనులను పరిశీలిస్తూ తాడ్వాయి ఎంపీడీవో, సాజిద్ అలీ, స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు పరిసర వీధి ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని కోరుతూ ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు , స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో తాడ్వాయి మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది మరియు గ్రామస్థాయి అధికారులు, పనుల్లో పాల్గొంటూ స్వచ్ఛదనం పచ్చదనం ఐదు రోజుల పారిశుద్ధ పనులు కార్యక్రమలు విజయోత్సవంగా పూర్తి చేయాలని తెలియజేశారు , అనంతరం తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ అధికారి రాజారాం మాట్లాడుతూ, గ్రామంలో త్రాగే నీరుని పరిశీలిస్తూ ఆ రోస్టింగ్ కిట్టు ద్వారా మంచినీటిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తూ వివరించారు, విస్తరణ, భవనాలు ఇండ్ల నుండి నుండి వచ్చే వర్షం నీరును ఒడిసి పట్టుకొని ప్రతి వర్షం చుక్క నీరు భూములు ఇంకే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అలాగే గ్రామంలో ఎవరికైనా మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ,స్థలం లేకపోతే , ప్రభుత్వ స్థలాలలో మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పిస్తామని, ఇంకా ఎవరైనా మరుగుదొడ్లు నిర్మించుకొని వారు ఉంటే నిర్మించుకోవాలని వారికి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తాడ్వాయి మండల ఎంఈఓ రామస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి, చంద్రకళ, గ్రామ వైద్య అధికారి ,పరమేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ ,బాలరాజు, సీసీ నరసింహులు, స్వామి, కారోబార్ , నవీన్ వాటర్ మెయిన్ చిరంజీవి , సత్యవ్వ,అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, డ్వాక్రా గ్రూప్ మహిళలు, గ్రామంలో ఉన్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిలో పురుడు పోసిన పోలీసులు.

- దయల్ 100 కు నిండు గర్భిణీ కాల్
- సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న నిండు గర్భిణికి ఆపన్నహస్తం అందించడం పట్ల ప్రజల హర్షం
- అభినందించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్



మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 6 (తెలంగాణ కెరటం) రాత్రి సమయంలో కుటుంబ సభ్యుల తోడు లేకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒక గుర్తు తెలియని గర్భిణి మహిళకు పోలీసులే రక్షణగా ఉండి స్థానిక మహిళల సహాయంతో పురుడుపోసి తమ గొప్ప మనసును చాటిన ఘటన రాచకొండ కమిషనరేట్, మాడ్గుల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే మాడ్గుల పోలీసు సిబ్బంది గ్రామంలో గస్తీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి డయల్ 100 కు కాల్ చేయడం జరిగింది. సిబ్బంది తిరిగి కాలర్ కి కాల్ చేయగా పెద్ద "మాడ్గుల రైతు వేదిక దగ్గర గుర్తు తెలియని ఒక గర్భిణీ మహిళ ఇద్దరు పిల్లలతో ఉండి ఏమడిగినా సమాధానం చెప్పట్లేదు" అని ఫోన్ చేసిన సదరు వ్యక్తి పోలీసులకు తెలియజేశాడు. గస్తీ పోలీసులు తక్షణమే స్పందించి వెంటనే అక్కడికి చేరుకొని ఆమెను విచారించగా "తన పేరు కుమీ భాయ్ అని, ఊరు పోలేపల్లి, చెంచోలు మండలం, కర్ణాటక రాష్ట్రం అని, వారం రోజుల కింద ఇంటినుండి వచ్చానని, తన భర్త పేరు గిరీష్ అని, ఒక ఫోన్ నంబర్ చెప్పింది. పోలీసులు ఆ నంబర్ కి ఫోన్ చేయగా ఆ ఊరి పెద్ద మనిషి ఫోన్ లిఫ్ట్ చేసి ఆమె భర్త నా పక్కనే ఉన్నాడని ఆమె గత జూలై 29న ఇంటి నుండి వెళ్లి పోయిందని, చెంచోలు స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామని చెప్పి %ఖీ×=% కాపీ పంపించడం జరిగింది. మేము దగ్గర్లో లేము వాళ్ళ తమ్ముడు రాహుల్ హైదరాబాద్ లో ఉంటాడు అనగా, అతని ఫోన్ నంబర్ తీసుకొని అతనికి సమాచారం అందించి వారికి ఆహారం సమకూర్చిన తర్వాత స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్ళేలోపు తీవ్రమైన పురిటినొప్పులతో భాదపడుతున్న ఆ మహిళకు పెట్రో కార్ అడ్డం పెట్టి వెంటనే స్థానిక మహిళలను పిలిపించి అక్కడే ప్రసూతి చేయడం జరిగింది. తర్వాత తల్లిని మరియు పుట్టిన బాబును స్వయంగా వారి సోదరుడు రాహుల్ తో కలిసి మాల్ వరకు తీసుకెళ్లి అక్కడి నుండి కోఠి మెటర్నిటీ హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం తల్లి బాబు ఇద్దరు క్షేమంగా ఉన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అధికారులు మరియు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా డయల్ 100 మరియు 112 ద్వారా అందుబాటులో ఉంటున్నామని పేర్కొన్నారు. సత్వరమే స్పందించి నిబద్ధతతో విధులు నిర్వర్తించడంతో పాటు మానవత్వంతో సదరు మహిళకు అండగా నిలిచిన పెట్రో కార్ సిబ్బంది రాజేందర్, సురేశ్ ను సుధీర్ బాబు ఐపీఎస్, సిపి రాచకొండ, సునితా రెడ్డి డిసిపి, మహేశ్వరం జోన్ అభినందించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన గుర్రపు మచ్చేందర్





తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట 6 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని 4వ వార్డ్ లో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ వారితో పాటుగా తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నెమ్లిమెట్ సర్పంచ్ రెడ్డి, నారాయణఖేడ్ మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,ర్యాకల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్య కమిటీ ఛైర్మెన్ విఠల్,నాయకులు పండరి, హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్, నర్సింలు,4వ వార్డ్ అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# మండల నూతన తాహసిల్దార్ అరిఫాను కలిసిన

**– మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలానికి వచ్చిన నూతన తహసీల్దార్ అరిఫాను మంగళవారం రోజు తాహసిల్దార్ కార్యాలయంలో మర్కుక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వారితోపాటు బిజెపి నాయకులు రమేష్ గుప్తా,శంకర్ రెడ్డి,వెూర్సు కిషోర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,క్రాంతి కుమార్,సంజీవరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఆంజనేయులు,బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి డిక్లరేషన్ అమలుపరచాలి

**– బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపు మేరకు కోరుట్ల పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన చేవెళ్ల ఎస్సి డిక్లరేషన్ లోని అంశాలన్నిటిని అమలుపరచాలని కోరుట్ల తహసిల్దార్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కాశీపేట శివాజీ, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, జగిత్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య, బిజెవైయం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, బెక్కం అశోక్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, జోగిన్ పల్లి ఎంపీటీసీ రాజు, నరసింహులు, పీసరి అనీల్, సోరుపాక సంపత్ కుమార్, రవి కుమార్, పరమేశ్వర్, తిరుపతి, చిరంజీవి, సాయి, బీజేపీ, బిజెవైయం, ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుక.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ న్యూ బస్టాండ్ వారి ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పాట ద్వారా ప్రజలను ఉత్తేజపరిచి యువకులను, ప్రజలను, చైతన్యపరిచిన మహా గొప్ప నేత శ్రీ గద్దర్ అన్న అని పాట ద్వారా ఎంతోమందిని ఉత్తేజపరిచిన గద్దర్ మన మధ్యల లేకపోవడం ఎంతో బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు అధ్యక్షులు మహబూబ్అలీ, ఉస్మాన్, వెంకటేష్, అశు,ముస్తాక్, కా జామీయా, శంకర్, శ్రీనివాసాచారి,అఖిల్ ,జహంగీర్,బురాన్, అక్బర్ ,కాజా, అజ్జు, చాందు, అశోక్,చందు అజ్జు శివ,లక్ష్మయ్య, హరి సింగ్, నిరంజన్, చౌకత్ ఇంచార్జ్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కోమటి చెరువు బండపల్లి పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి: దేవి సింగ్



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 6 కామారెడ్డి జిల్లా పిట్ల%శీ% మండలం బండపల్లి మరియు కోమటి చెరువు తండా పాఠశాలలను మంగళవారం నాడు మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు పట్టికలను, పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం సందర్భంగా పాఠశాలలు అన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్ ఏ వన్ పరీక్ష మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్న పిల్లల సంఖ్యకి ఆన్లైన్లో ఉన్న పిల్లల సంఖ్యకి సరిపోయేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, సంతోష్ కుమార్, మహేందర్ రెడ్డి ,సుర సాయిలు, బండపల్లి సెక్రెటరీ, సి ఆర్ పి గోపాల్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన

- అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి
- చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు
- నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది
- సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలనీ. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ భూపాల్ రెడ్డి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ లో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. సోమవారం రాత్రి అచ్చంపేట సాయి నగర్ కాలనీకి చెందిన మంత్రాల తిరుపతయ్య గొర్రెల పైన రాత్రి వీధి కుక్కలు దాడి చేశాయి.ఇందులో ఆరు గొర్రెలు అక్కడికక్కడే చనిపోయాయి.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినాయని, మున్సిపల్ ఆఫీసులో రెండుసార్లు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకున్న నాధుడు లేదని ఇప్పటికీ సాయి నగర్ లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని చిన్నపిల్లలను సైతం వెంటపడి గాయపరుస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ సిబ్బంది వీధి కుక్కలను పట్టుకోవాల్సిందిగా సాయినగర్ యాదవ రైతులు డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 3 లక్షల నష్టం జరిగినట్లు తిరుపతయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మనుషులను గొర్రెలను కాపాడాలని కోరారు.

# మోర్తాడ్ లో పి.డి.ఎస్. బియ్యం పట్టుకున్న జిల్లా స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజలు ఆగస్టు 6 : నిజామాబాద్ జిల్లా స్పెషల్ టాక్స్ ఫోర్స్ ఓ.డి. ఏ.ఎస్.ఓ. శ్రీధర్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో ఉన్న అతిపెద్ద షెడ్డు గోదాం నిర్మించి అందులో పి.డి. ఎస్. బియ్యం తీసుకొచ్చి గోదాంలో నిల్వ చేసుకొని, ఎప్పటికప్పుడు పిడి ఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని ఓ.డి. ఏ.ఎస్.ఓ. అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. విశ్వసనీయ సమాచార మేరకు ఓడి ఏఎస్ఓ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా ఒక షెడ్డు గోదాములో అధిక సంఖ్యలో పి.డి.ఎస్ బియ్యం పట్టుకోవడం జరిగిందన్నారు. తమకు మోర్తాడ్ లో నలుగురు వ్యాపారస్తులు గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ పిడిఏఫ్ బియ్యాన్ని సేకరించి, నాలుగు ప్రాంతాలలో నిల్వ ఉంచి, ఎప్పటికప్పుడు అక్రమంగా బియ్యాన్ని తరలించడం జరుగుతుందని, దీంతో మిగతా ప్రాంతాలలో పి.డి.ఎస్.అక్రమ బియ్యం సేకరించే అక్రమ వ్యాపారస్తులు ఒక బిల్డింగు ముందు గల రెండు షట్టర్లలో బియ్యం కాళీ చేసినట్లు తేట తెల్లమవుతుందన్నారు. మరో రెండు ప్రాంతాలు నిలువ చేసిన ప్రాంతాలు తెలియక పోవడంతో తనిఖీ చేయలేకపోవడం విశ్వాస నియా సమాచారం ఇచ్చిన వ్యక్తి పూర్తిస్థాయి సమాచారం అందించకపోవడం, లేదా సమాచారం లీక్ కావడం, జరిగి ఉండవచ్చని, దీంతో మరో నలుగురు వ్యాపారస్తుల పూర్తిస్థాయి పి.డి.ఎస్. బియ్యం నిల్వచేసే ప్రాంతాలను పూర్తిసమాచారం తెలుసుకొని ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా దాడులు నిర్వహించి పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నిషేధించి తీరుతామన్నారు. అధిక సంఖ్యలో దొరికిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఎక్కడైనా పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు చేస్తే తమకు సమాచారం అందిస్తే, వారి పేర్లను గోప్యంగాఉంచుతామని, జిల్లా ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఓ.డి, ఏ.ఎస్.ఓ. శ్రీధర్ రెడ్డి కోరారు. ఆయన వెంట టాస్క్ ఫోర్స్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ.జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 7 ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి శ్రీను అధ్వర్యంలో ఘనంగా జరిగింది ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రెడ్డి శ్రీను మాట్లాడుతూ సార్ యొక్క ఆశయాలను, ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతి లో భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ అన్న కి జయశంకర్ సార్ ని జాతిపిత ప్రకటిస్తూ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో బోనాల నగేష్,బోయిని ప్రదీప్, ప్రకాశ్ ముదిరాజ్, జగదీష్, ప్రకాష్, సుధాకర్, యాదగిరి, గోపాల్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు...

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**-కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 06:పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం తమ వార్డులోని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రజల మనుగడకు చెట్లు పెంచాలని తెలిపారు. రోడ్ల వెంబడి నాటే మొక్కల విషయంలో విద్యుత్ వైర్లకు ఇబ్బందులు కాకుండా చిన్నగా పెరిగే మొక్కలను విద్యుత్ వైర్లు ఉన్నచోట నాటుతూ లేనిచోట ఏపుగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటి సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్క సంరక్షణ చూసుకోవాలన్నారు. అకారణంగా చెట్లు నరికితే జరిమానను ఆ వ్యక్తులకు తప్పక విధించాలన్నారు భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కర్ ను వ్యతిరేకించడమే

**-వర్గీకరణ ద్వారనే మాల,మాదిగ,ఉప కులాల ఐక్యత**
**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణను అమలులోకి తేవాలి**
**-MSF ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 06,ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దళితుల్లో ఉన్న అన్ని కులాలు స్వాగతించాలని,వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కర్ ను వ్యతిరేకించడమే అవుతుందని %మీఖీ% ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు,%వీ=ూా% సీనియర్ నాయకులు జాలని బలరాం అన్నారు.ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ,అలాగే ఎస్సీ వర్గీకరణ తీర్పును కొంత మంది స్వార్థపరులు వ్యతిరేకించాడాన్ని %వీ=ూా% అధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వారు మాట్లాడుతూ డా.బి ఆర్ అంబేద్కర్ ఎస్సీలలో ఉన్న అన్ని కులాలలకు రిజర్వేషన్లు అందాలని ఆశించాడు కానీ గత డెబ్బై ఏళ్లుగా ఆ రిజర్వేషన్లు కొంత మందికే పరిమితం అయ్యాయని అన్నారు.అందువల్ల ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు లభించి అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని అన్నారు.కనుక ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎవ్వరు వ్యతిరేకించవద్దని అన్నారు.భారత రాజ్యాంగం సామజిక న్యాయాన్ని కోరుతుందని,సుప్రీం కోర్టు తీర్పు కూడా సామజిక న్యాయానికి అద్దం పడుతుందని అన్నారు.అలాంటి రాజ్యంగ స్పూర్తి కలిగిన తీర్పును మాయావతి,చిరాగ్ పాశ్వాన్,రాందాస్ అథవలే వ్యతిరేకిస్తూ రిజర్వేషన్ల దోపిడికి వత్తాను పలుకుతున్నారని అన్నారు.వర్గీకరణను వ్యతిరేకిస్తూ కోట్లాది మంది ప్రజల హృదయాలను గాయ పరుస్తున్నారని అన్నారు.వీరికి అంబేద్కర్ పేరును పలికే అర్హత లేదని వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరగకపోతే మాల,మాదిగ,ఉప కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరుగుతాయని,వర్గీకరణ అమలు జరగడం ద్వారా సమన పంపిణీతో అన్ని కులాల మధ్య ఐక్యత సాధ్యమవుతుందని అన్నారు.కాబట్టి ఇకనైనా వర్గీకరణ వ్యతిరేక ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.త్వరలో హైదరాబాద్ లో రాబోతున్న వర్గీకరణ విజయ సారథి మంద కృష్ణ మాదిగ స్వాగతం పలకడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**-రోడ్డు ప్రమాదాల నివారణ అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీలి**
**-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 52 నమోదులి**
**-విథౌట్ నెంబర్ ప్లేట్ తో వాహనాలు నడిపే వారిపై 49 కేసులు నమోదులి**
**-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధిఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 52 నమోదు చేయడం జరిగిందనీ, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 49 కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ భావజాలాన్ని నింపిన జయశంకర్ వర్ధంతి.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:తెలంగాణ తొలిదశ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ భావజాలాన్ని విస్తరించి ,మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఆవశ్యకతను,తెలంగాణ సంస్కృతిని సంప్రాదాయాలను తండా నుండి ఖండంతరాలకు వ్యాపింప జేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిన తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతి బాపుజీ ఆచార్య జయశంకర్ సారు గురించి ఎంత చెప్పిన అది "ఒడవని ముచ్చట". మహనీయుడు అంతకు మించి మానవతావాది ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారుకు జయంతి సందర్భంగా శుభాకాంక్షలు.సలాం సారు జయశంకర్.

# రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి



తెలంగాణ కెరటం ప్రతినిధి ఆగస్టు 5 హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కాలిగా ఉన్న వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని,హాస్పటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ఔషధ మందులు కూడా అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరినట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ఒక ప్రకటనలోతెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానలో రోగులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో దవాఖానాలకు అవసరమయ్యే నిధులను వైద్య,ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి తీసుకొచ్చేల కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 06:కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ. జనగామ నియోజకవర్గంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుగుతుందని అన్నారు. పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.కార్పొరే ట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని కనకయ్య విమర్శించారు. బీఆర్ఎస్,బీజేపీ, ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కనకయ్య పేర్కొన్నారు. ఆగస్టు 15వ రోజు వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని వివరించారు.

# పలువురు బాధితుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత.

**-మెదక్ జిల్లా చేగుంట కు చెందిన వడ్ల రమేష్ కు 60 వేల చెక్కు అందజేత.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ జిల్లా చేగుంటకు చెందిన వడ్ల రమేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60,000 రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది. చేగుంటకు చెందిన తిరుపతి సుకన్యకు 39వేల రాగ, చేగుంట మండలానికి మొత్తం 21 చెక్కులు వచ్చాయి. పొలంపల్లికి చెందిన రెండు చెక్కులు, పెద్ద శివనూర్ కు చెందిన మూడు చెక్కులు, చిన్న శివన్న ఒకటి చెక్కు, ఇబ్రహీంపూర్ 2 చెక్కులు, గొల్లపల్లి ఒకటి, కన్యాగరం ఒకటి, అనంతసాగర్ 2, రెడ్డిపల్లి 4, వడియారం ఒకటి, బోనాల ఒకటి, కొండాపూర్ ఒకటి చొప్పున వచ్చాయి. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భూపాల్, రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్, సీనియర్ నాయకుడు భోగరాజు, సాయిబాబా,రవి,వేణుగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**-ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, మరియు పోలీస్ అధికారులు కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది.**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధితెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జయశంకర్ సార్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించిన పోలీస్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది.ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఏర్పాటు విషయంలో అహర్నిశలు కృషి చేశారు, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని కొనియాడారు. నేటి యువత జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని సూచించారు ప్రొఫెసర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, ప్రసాద్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, అబ్దుల్ ఆజాద్, అనిషా,ఎస్బి ఎఎస్ఐ పద్మారావు, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి.

**-రోడ్డుపై నిరసనకు దిగిన విద్యార్థి నాయకులు.**
**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బందారి ప్రశాంత్.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం మెదక్ జిల్లా రామయంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లోని విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ బండరు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7,000 వేల కోట్లు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉచితలకు కాకుండా విద్యార్థులకు పక్షాన ఉండి ఈ ప్రభుత్వం వెంటనే ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. రానున్న రోజుల్లో నీకు నీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది.డిమాండ్స్.

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి. ఇకనుండి స్కాలర్షిప్లను 3వేలకు పెంచి నెలవారీగా ఇవ్వాలి.ఎంఈఓ, డిఈఓ లతో పాటు మెగా డీఎస్సీ రిక్రూట్మెంట్ నిర్వహించి ఉపాధ్యాయుల కొరత తీర్చాలి మరియు అటెండర్, స్కావెంజర్లను నియమించాలి.వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి ఫీజుల దోపిడీని అరికట్టాలి.

లివిద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు [illegible] ,రెసిడెన్షియల్లిపాఠశాలలు,కళాశాలలకు పక్క భవనాలు నిర్మించి,నాణ్యమైన, భోజనం మౌలిక వసతులు కల్పించాలి.ఎస్ఎంహెచ్ హాస్టల్స్ సంఖ్య పెంచి అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి.లిప్రైవేట్,కార్పొరేట్ జూనియర్ కళాశాలల అడ్మిషన్ల ను ఆన్లైన్లో నిర్వహించాలి.ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ సీట్ల భర్తీని ఆన్లైన్లో నిర్వహించాలి,అక్రమంగా డొనేషన్లు వసూలు చేస్తున్న వారిని శిక్షించాలి.రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ వీసీలను నియమించాలి, 82 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి మరియు యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించాలి.యూనివర్సిటీలలో ఆశాస్త్రీయంగా పెంచిన పీజీ, ఇంజనీరింగ్ కోర్సుల ట్యూషన్ ఫీజు మరియు ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలి. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, ప్రణయ్, దీక్షిత్, సతీష్,అశ్విత్, అభిషేక్, భరత్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం-స్వచ్ఛదనం కు కృషి చేయాలి.

**- చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత**
**- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ .మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో చెట్టును నాటుతున్న ఎమ్మెల్యే ఇతర నాయకులు.

## కరాటే నా ప్రాణం కరాటే నా సర్వస్వం అనే పదానికి అర్థం మన హుజురాబాద్ కరాటే మాస్టర్ జలీల్ భాయ్,

**-హుజురాబాద్ నియోజకవర్గం Nsn ప్రతినిధి ఆగస్టు 5**

**-జాతీయ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కావ్యకు ఘన సన్మానం.....**

**-అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**



గ్లోబల్ చోటా కాన్ కరాటే దూ ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలలో..జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య, జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ లో 9 వ తరగతి చదువుకుంటూ గత 6 నెలలుగా కరాటే మాస్టర్ జాలీల్ వద్ద ప్రత్యేక శిక్షణ పొంది ఈ నెల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన గౌరవ నారాయణ రెడ్డి మెమోరియల్ మొదటి జాతీయ స్థాయి కరాటే చాంపియన్ ఈ నెల 4 న జరుగగా ఈ పోటీలలో 15 సం. విభాగంలో కటాస్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి బంగారు పతకం సాధించగా మంగళ వారం జమ్మికుంట కు చెందిన అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) బంగారు పతకం కావ్య మేడలో వేసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ జన్ను కావ్య కరాటే పోటీలలో బంగారం పతకం సాధించడం ఈ ప్రాంతానికే కాకుండా కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని అభివర్ణించారు. అదే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తూ వందలాది మంది విద్యార్థిని, విద్యార్థులను జాతీయ అంతర్జతీయ పోటీలలో ప్రతిభ కనబరిచే విధంగా తయారు చేస్తున్న హుజురాబాద్ కరాటే మాస్టర్: జలీల్ ను ప్రత్యేకంగా శాలువతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలు సాధించాలని కోరారు. యువతి యువకులు చెడు వ్యసనాలకు దూరం ఉ ంటూ, కరాటే, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో దృష్టి సాధిస్తూ మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని అన్నారు. చదువుతోపాటు కరాటే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో పాల్గొని తమ ప్రాంతానికి గొప్ప పేరు తీసుక రావడమే కాకుండా తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలను సాకారం చేయాలని కోరారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు.

**-తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని ధారబోసారని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ మార్కెట్ జగపతి అన్నారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి లు మాట్లాడుతూ జయశంకర్ సార్ సేవలను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ తన జీవితాంతం కష్టపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని తెలిపారు.ప్రత్యేక రాష్ట్ర సాధనలో సార్ చేసిన సూచనలు, సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని అన్నారు.తెలంగాణ ఉ ద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపోలేనిదని తెలిపారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగిందని చెప్పారు.తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణారెడ్డి, కిషోర్, జయరాజు, ఆర్ కె శ్రీనివాస్, నాయకులు లింగ రెడ్డి, ప్రభు రెడ్డి,చింతల నర్సింలు,గౌస్, మధు, నగేష్, శ్రీనివాస్, మహమ్మద్, ఇస్మాయిల్, కిరణ్, చందపాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6:తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి పట్టణం కోర్టు రోడ్ లో ఉన్న జయశంకర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇండప్రియ మాట్లాడుతూ, జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం నిరంతరం కృషి చేసిన ఆచార్య శ్రీ జయశంకర్ అనీ కొనియాడారు. ప్రతేక తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేసి ఎన్నో ఉద్యమలు చేయడం జరిగిందన్నారు, యూనివర్సిటీ వేదికగా తన రాసిన పుస్తకాల ద్వారా, ఉపన్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యం చేస్తూ తెలంగాణ ఉ ద్యమన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ వస్తే మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయని.పరాయి వాని పాలనలో మనం బానిసలాగా బతుకుడెంది అని విద్యార్థులను చైతన్యం చేశరన్నారు. రాబోయే ప్రతేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడాలనే ఒకే కోరిక వారికీ ఉండేదని కా

## ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు ను ఘనంగా సన్మానించిన నిజాంపేట ఎంపీడీవో.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావును నందిగామ లో ఎంపీడీవో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

# పాపయ్య గారి బాబు కుటుంబాన్ని ఆదుకుంటాం.

**-కువైట్లో బ్రెయిన్ ట్యూమర్ తో మరణించడం బాధాకరం.**

**-భార్య నవీతకు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: ఇటీవల కువైట్లో బ్రెయిన్ ట్యూమర్ తో మెదక్ నియోజకవర్గం నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన అప్పయ్య గారి బాబు మరణించడం బాధాకరమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాపయ్య గారి బాబు భార్య నమితకు ఆర్థిక సాయం కింద 1,25,000 వేల రూపాయలను అందజేశారు. అనంతరం నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో నిరుపేద అయిన పాపయ్య గారి నరసింహులు కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అలాగే సంగు బాలరాజుకు ఇటీవల పక్షవాతంకు గులైన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లగా బాలరాజ్ ఇంటికి వెళ్లి రావలసింది చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార

# ఉపటి భవిష్యత్ మీదే.

**- విద్యార్థుల పలకరింపుతో ఎమ్మెల్యే సాబ్ జోష్.**

**- నా పేరు ఏంటో తెలుసా అనగానే రోహిత్ అన్నా అంటూ. చిరునవ్వులు పూయించిన చిన్నారులు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ .మైనంపల్లి రోహిత్ రావు కల్వకుంట గ్రామం మీదుగా తిరిగి బయలుదేరుతున్న తరుణంలో కల్వకుంట ప్రాథమిక పాఠశాల చిన్నారులు ఎమ్మెల్యే రోహిత్ రావును. చూసి పరుగులుపెడుతూ ఆయన వాహనం దగ్గరకు వచ్చారు. ఇది చూసిన ఎమ్మెల్యే సాబ్. ఆప్యాయంగా పలకరించడమే కాకుండా నా పేరు తెలుసా అని చిన్నారులను ప్రశ్నించగా రోహిత్ అన్నవు నువ్వు అంటూ చిరునవ్వు పూయించిన చిన్నారులను ఆప్యాయంగా ఎమ్మెల్యే వారిని దగ్గరికి తీసుకుని పలకరించారు.

## నిజాంపేట మండలంలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ జిల్లా నియోజకవర్గంలోని నిజాంపేట మండలంలో మంగళవారం పలు కార్యక్రమాలకు విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు కల్వకుంట గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం తెలిపారు.

## తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించిన మెదక్ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.

# స్వచ్ఛ దనం - పచ్చ దనం ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించి చెట్లను విరివిగా పెంచాలి

**-పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి**





దుబ్బాక:ఆగస్టు 06,(తెలంగాణ కెరటం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ దనం - పచ్చ దనం కార్యక్రమం లో భాగంగా మంగళ వారము రోజున దుబ్బాక మున్సిపాలిటీలోని ప్రతి వార్డులల్లో వాటర్ ట్యాంక్ లను మరియు మినీ వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛ దనం - పచ్చ దనం ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించి దుబ్బాక పట్టణంలో చెట్లను విరివిగా పెంచాలని మరియు పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ రమేష్,మరియు అంగన్వాడి టీచర్లు మరియు ఆశ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.

**-దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:మెదక్ పట్టణంలో దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు చేవెళ్ల సభలో ఎస్సీలకు తగు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి అంబేద్కర్ అభయ హస్తం ఇండ్లనిర్మాణం కింద 12 లక్షల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఎస్సి ఉప కులాలకు కార్పొరేషన్ నిధులు 1,000 కోట్లు కేటాయిస్తాను అని చెప్పి హామీ తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరుకుంటూఎమ్మార్వో కు ప్రభుత్వానికి మెమోరండం ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆకుల రాము లోకేష్ వితలేష్ శివ ఆంజనేయులు భాను సన్నీ నర్సింలు రేణిమత్యం నారాయణ ఎస్సీ మోర్చా నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాఘువేంద్రులు నిర్వహించడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7 పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ మన్నెగూడలో బిజెపి అధ్యక్షులు రాఘవేందర్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ పిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ పాలుగొని మాట్లాడుతూ జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి గ్రామ పంచాయితీ లో పోటీ చేసి అత్యధిక సర్పంచులు గెలుసుకోవాలని అన్నారు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య ,అనిల్ ,మాణిక్యం,రాజు జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ మరియు మండల ప్రధాన కార్యదర్శిలు రాజ్ కుమార్ గౌడ్,రామచందర్ మండల నాయకులు మండల ఉపద్యక్షులు కృష్ణచారి శివరాజ్ మండల నాయకులుశ్రీకాంత్ గౌడ్,, బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు హృదయా పూర్వక ధన్యవాదాలు...

# ఎస్సీ మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన షాద్నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాం రెడ్డి, ఐదుగురు కానిస్టేబుల్ లను విధుల నుండి తొలగించాలి




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7 లంబాడి హక్కుల పోరాట సమితి ఓ భారత ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ లో ఒక ఎస్సీ మహిళపై ఇంత దాష్టికమా? ఇదేనా ఇందిరమ్మ పాలన? ప్రజా పాలన? దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? తన కుమారుడి ముందే తల్లిని చిత్రహింసలు పెడతారా ఇదేనా ఫ్రెండ్లీ పోలీస్? మహిళలను గౌరవించాలి కానీ దౌర్జన్యాలు చేయవద్దు, ఇంతటి దాష్టికనికి పాల్పడిన ఇన్స్పెక్టర్ రాం రెడ్డీ మరియు ఐదుగురు కానిస్టేబుల్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే వారిని అరెస్టు చేసి చిట్టపరమైన చర్యలు తీసుకోవాలి లేనియెడల లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్టం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాంఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తాం.

-ఏ వో యునాస్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని (6 ఆగస్టు) పురస్కరించుకుని, తెలంగాణ కోసం చేసిన కృషిని, త్యాగాన్ని , మెదక్ కార్యాలయు సిబ్బంది స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏ.వో యునస్ మాట్లాడుతూ తొలిదశనుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ఆయన చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వారు అందించిన అచంచల పోరాట స్ఫూర్తి అజరామరమైనదని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో తాను మలిదశ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి,చివరి దాకా శాంతియుత పద్ధతిలో, పార్లమెంటరీ పంథాలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగించి, అరవై ఏండ్ల స్వయంపాలన ఆకాంక్షను నిజం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రం లో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి నే కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సారు ఆశయాలను కొనసాగిద్దాం.

## గీకురు రవీందర్, తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 06బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామోజు రాజుకుమార్ ఆధ్వర్యములో చిగురుమామిడి మండల కేంద్రములో గాంధీ చౌరస్తాలో ప్రో. జయశంకర్ సారు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు జయ శంకర్ సారు చిత్రపటానికి పూల మాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించి అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ జయశంకర్ సారు జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ధార పోశారన్నారు. తెలంగాణ తొలి దశ పోరాటములో, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమములో కీలక పాత్ర పోషించారు. మలి దశ ఉద్యమములో వివిధ రాజకీయ పార్టీలను ఏకం చేస్తూ, విభిన్న రకాల సంఘాలను, కవులను కళాకారులను ఏకతాటిపై తెచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే సకల కులాలు, సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందుతాయనే తాను నమ్మిన సిద్దాంతం కోసం రాజీ లేని పోరాటం చేశారన్నారు. జయ శంకర్ సారు ఆశయ సాధన కోసం అందరు కృషిచేయులన్నారు. ఈ కార్యక్రమములోకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ నాయకులు గుగ్గిళ్ళ వేణుగోపాల్, సదాచారి, అనువోజు బాలకృష్ణమాచారి, రాంపల్లి వెంకటచారి, పోలోజు కుమారస్వామి, అనువోజు చిరంజీవి, వడ్లూరి కుమారస్వామి, గొల్లపెల్లి తిరుపతి, వడ్లూరి నరేష్, రంగు రాజేందర్, సాంబయ్యాచారి, కందారపు మల్లేశం, బందూజు సదాచారి, అనువోజు దశరథం, గొల్లపల్లి సత్యనారాయణ, దంచోనోజు సత్యనారాయణ చారి, పోలోజు చైతన్య, వివిధ కుల సంఘాల నాయకులు చింతపూల వెంకన్న, కుతాడి కొమురయ్య, కంది నాగరాజు, మల్లం బాలయ్య, రాజయ్య, బెజ్జంకి అంజయ్య, లోకిని శ్రీనివాస్, మెరుగు చిరంజీవి, నిలిగొండ కిషన్, పెనుకుల సదానందం, లోకిని నరేష్, వెంకటయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటల్లో జయశంకర్ పాత్ర గొప్పది.

-రామాయంపేట ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హిమజాతి.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్ కోసం ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో గొప్పదని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అన్నారు. మంగళవారం కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఆయన ఊపిరి పోసారని తెలిపారు. అలాంటి మహనీయుల వల్ల ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. జయశంకర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవలసిన అవసరంఎంతైనా ఉందని సూచించారు. మలిదశ ఉద్యమానికి ఆయన ఊపిరి పోసారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలగౌడ్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రైతు బజార్ లోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పునర్నిర్మానాన్ని చేపట్టిన భక్తులు శ్రావణమాసం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమం పై అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. ఈనెల ఐదు నుంచి తొమ్మిదవ తేదీ వరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం

-నర్సన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుపతి రెడ్డి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06,సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో మంగళవారం రోజు రెడ్డమైన రాజమణి,ఎంబరి మహేన్ష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వుడేం తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారం రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం అని,కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,శ్రీనివాస్,వెంకటేష్,నర్సిరెడ్డి,రాజయ్య,శ్రీశైలం,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అచ్చంపేట గా మారుద్దాం.

-ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6)బీ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని 14 వార్డు లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ ,మరియు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ,మరియు మున్సిపాలిటీ కౌన్సిలర్ ల తో కలసి, మాట్లాడుతూ గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధం మెరుగుపరచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పచ్చదనం స్వచ్ఛధనం లో ప్రజలందరూ బాగస్వాములై పరిశుభ్రత అచ్చంపేట గా మార్చాలని కోరారు. అచ్చంపేట పట్టణంలోని 14 వ వార్డులో డ్రైనేజ్ కాలువని పరిశీలించి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను పురపాలక సిబ్బందితో కలిసి తీసి ప్రజలకు మార్గదర్శక నిలిచారు. స్థానిక వార్డులోని ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకుని త్వరలో మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# 108 వాహనాన్ని తనిఖీ చేసిన జనార్ధన్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని 108 వాహనాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనంలో మందుల నిల్వలను పలు రికార్డులను పరిశీలించారు. సీజన్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్టి స్వామి, పైలెట్ రమేష్ ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

– బీఆర్ఎస్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 06:వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని, తెల్ల రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. అందులో భాగంగా చేర్యాల మున్సిపాలిటీకి చెందిన వెలగల సంపత్ కు సీఎం సహాయనిధి నుంచి రూ. 52,500 మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి, సందీప్ రెడ్డికి కృతజ్ఞతలు

# ప్రజా యుద్ధనౌక గద్దర్ స్ఫూర్తితో ఎంతోమంది కళాకారులు ఎదిగారు.

-గద్దర్ గద్దర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):అణగారిన, బలహీన వర్గాల గళం, తెలంగాణ సాంస్కృతిక విప్లవ రచయిత, విప్లవ గాయకుడు,ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారి వర్ధంతి" సందర్భంగా వారికి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణం లో మంగళవారం గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ

దివంగత ప్రజా నాయకులు గద్దర్ కు ఈ నల్లమల్ల ప్రాంతంతో ఎంతో అవినవభావ సంబంధం ఉందని,గద్దర్ స్ఫూర్తితో ఎంతోమంది కళాకారులు మా ఆట పాటలను చూసి నేర్చుకున్నార ని అచ్చంపేట పట్టణంలో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కూడా గద్దర్ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు. త్వరలో ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటిస్తున్నారని,తన చివరి సమయంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడం వలన చలో ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందన్నారు. గద్దర్ యొక్క సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ స్మరించుకుంటూ వారి కుటుంబ సభ్యులకి అన్ని విధాలుగా అండగా ఉంటుందని పాటకు పోరాటం నేర్పితన గళంలో తూటాగా మార్చిఅన్యాయం పై ఎక్కుపెట్టిన తెలంగాణ సాంస్కృతిక శిఖరం. గద్దరన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ప్రజా సంఘాలు నాయకులు, కౌన్సిలర్లు, గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రియాంక యజమాన్యా నిర్లక్ష్యానికి మరో గర్భిణి బలి.








తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రియాంక హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యానికి మరో నిండు గర్భిణి బలహీన సంఘటన నాగర్కర్నూల్ పట్టణంలో చోటుచేసుకుంది. పురిటి నొప్పులతో పట్టణంలోని ప్రియాంక హాస్పిటల్ లో చేరిన నిండు గర్భిణీ కాబోయే 24 కు సిజేరియన్ ఆపరేషన్ చేసిన అనంతరం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. కావ్య సోమవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆస్పత్రి సిబ్బంది హడావుడిగా వారు ఏర్పాటు చేసిన అంబులెన్సులో కావేన హైదరాబాదుకు తరలించారు. హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు పరీక్షించి చనిపోయి చాలాసేపు అయిందని కుటుంబ సభ్యులకు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రియాంక హాస్పిటల్ కు చేరుకొని డాక్టర్ ప్రియాంక పై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతురాలు కావ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే ఆస్పత్రిలో గత రెండు నెలల క్రితం ఓ గర్భిణీ మృతి చెందిందని అప్పట్లో జిల్లా అధికారులు కేసు నమోదు చేసి ఆసుపత్రి సీజ్ చేయడం జరిగిందని, మళ్లీ ఈ మధ్యనే ఆసుపత్రిని ఓపెన్ చేసేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలోనే అభం శుభం తెలియని గర్భిణీ కావ్య మృతి చెందడం పట్ల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన

**-మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్**




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06:సిద్దిపేట జిల్లా మర్కుక్ గ్రామంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మంగళవారం రోజు మర్కుక్ గ్రామంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషిచేసిన ఆచార్య జయశంకర్ అని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు.యూనివర్సిటీ వేదికగా తన రాసిన పుస్తకాల ద్వారా,ఉపన్యాసం ద్వారా,విద్యార్థులను చైతన్యం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపించడంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఏపిడి బాలకృష్ణ, ఎంపీడీవో అఫ్జల్ ఖాన్,పంచాయతీ కార్యదర్శి శాంతి, యువ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి,ప్రవీణ్ చారి,అంగన్వాడీలు ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మాన బదిలీపై వెల్లిన గురువులను ఘనంగా పూజించిన చిన్నారులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7:దోమ మండల్ గుండాల గ్రామంలో బదిలీలపై వెళ్లిన వరిని మరియు వచ్చిన గురువులను పూజించిన చిన్నారులు గ్రామ పెద్దలుయువకులు గుండాల్ పాఠశాల హెచ్ఎం పది సంవత్సరాలు పనిచేసే బదిలీపై దిరిసంపల్లి వెళ్లడంతో చిన్నారులు కన్నీరు మున్నీరు కావడం తొమ్మిది సంవత్సరాలు సి సప్న మమత టీచర్లు తల్లి తండ్రి దైవం గురువేనన్నట్టు భావిస్తూ ఇదే గ్రామంలో సొంత బిడ్డలా చూసుకుంటూ వారికి ఎన్నో సేవలు ఆటపాటలు మురిపించి నాని ముత్యాలుగా తయారుచేసిన విడిచి వెళ్లే టందుకు గురువులు బాధపడ్డారు చిన్నారులు కన్నీరు మున్నూరు అయ్యారు గ్రామ పెద్దలు పి ప్రభాకర్ రెడ్డి,డి జగత్ రెడ్డి హెూటల్ బాలప్ప, దోమ బసప్ప, వెంకటయ్య పి రామన్న మాదిగ అంబేద్కర్ యువజన సభ్యులు దస్తయ్య, రాములు, చెన్నయ్య బోయిన్ బాలరాజ్ వెంకటయ్య మందిరం వెంకటయ్య చైర్మన్ అన్నపూర్ణయ్య తదిరులు పాల్గొనరు...

# ఘనంగా ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




దుబ్బాక:ఆగస్టు 06,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్టు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి సాదత్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని , మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి అని తెలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కాల్వ శ్రీకాంత్ మరియు వి నరేష్ లు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్రను వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పల్లె శ్రీనివాస్ గౌడ్, డి వెంకట కృష్ణమాచారి, డి కృష్ణమూర్తి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కే శ్రీకాంత్, బి నరేష్,బి. బాలకృష్ణ, ఆర్.పద్మావతి, ఎం.అశోక్ , వి.శైలజ,చీకోటి చంద్రశేఖర్, బి రాజేందర్ , ఎ రేణుక మరియు సిఆర్పి టి. నవీన్ పాల్గొన్నారు.

# ఎస్సై దామోదర్ ను సన్మానించిన మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06,సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఓ.దామోదర్ ని మంగళవారం రోజు నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు.అనంతరం మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిదని అన్నారు.ఎస్సై దామోదర్ మాట్లాడుతూ మండల ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని, భారత రాజ్యాంగం మండల ప్రజలందరికీ తెలిసి ఉండాలని, మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు నిషేధించడంలో పాలు పంచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంరెడ్డి,నర్సింలు,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం ఆగస్టు 06 :వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది నిరుపేదలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మంగళవారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94మంది లబ్దిదారులకు సుమారు 24,52,500 రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని, తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ కె. ప్రవీణ్, నాయకులు అక్కరవేణి పోచయ్య, రావుల నర్సయ్య, కుంట హరికృష్ణ, సంతోష్, ప్రభాకర్, శ్రీకాంత్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా వచ్చిన పంచాయతి సెక్రెటరీ సన్మానించిన అంబేద్కర్ సంఘం సభ్యులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7:దోమ మండల్ గుండాల కు నూతనగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ వెంకటయ్య ను మరియాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన దోమ మండల్ గుండాల గ్రామముకు వచ్చిన పంచాయతీ సెక్రెటరీ అంబేద్కర్ సంఘం సభ్యులు. డి దస్తయ్య, డివెంకటయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాతన గారి జగత్ రెడ్డి, గ్రామ పిల్ల అసిస్టెంట్ కురువ అంబోజి కొత్త కాపు రాచపాల్ రెడ్డి పిప్పి నర్సింలు దస్తయ్య అనంతయ్య తదితరులు వున్నారు...

# ఇంటింటికి మొక్కలు పంపిణీ.


**-రామాయంపేట మున్సిపాలిటీలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ కోమటిపల్లిలో ఇ ట్టింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ సుందర్ సింగ్ ప్రారంభించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహెూత్సవం భాగంగా ఇంటింటికి పూల మొక్కలను అందజేసి వాటిని నాటాలని ప్రజలను కోరారు. మొక్కలు నాటి మంచి వాతావరణం చెట్లు కాగానే ఇవ్వడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పైన కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 6 జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జుక్కల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో మంగళవారం నాడు 66 మంది కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీదవారు కార్పోరేట్ స్థాయి ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ఎంతో లాభమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జే హనుమాన్లు, 8 మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



దుబ్బాక:ఆగస్టు06,(తెలంగాణ కెరటం):

తెలంగాణ సిద్ధాంతకర్త అహర్నిశలు ,తెలంగాణ రాష్ట్ర కోసం పరితపించిన వ్యక్తి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఫొటోకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందని దుబ్బాక వడ్రంగి సంఘం అధ్యక్షుడు సుంకోజు ప్రవీణ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, క్యాషియర్ సప్తగిరి, ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి వంశీకృష్ణ ,సీనియర్ సంఘ సభ్యులు వడ్ల నాగభూషణం, సుంకోజి కరుణాకర్, పుల్లూరి రాజు, గోవర్ధన చారి, సురేష్, కుమారస్వామి, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కర్ ను వ్యతిరేకించడమే

**-వర్గీకరణ ద్వారనే మాల,మాదిగ,ఉప కులాల ఐక్యత**


**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణను అమలులోకి తేవాలి**

**-ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 06,ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దళితుల్లో ఉన్న అన్ని కులాలు స్వాగతించాలని,వర్గీకరణను వ్యతిరేకించడమంటే అంబేద్కర్ ను వ్యతిరేకించడమే అవుతుందని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం అన్నారు.ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ,అలాగే ఎస్సీ వర్గీకరణ తీర్పును కొంత మంది స్వార్థపరులు వ్యతిరేకించడాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు అధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వారు మాట్లాడుతూ డా.బి ఆర్ అంబేద్కర్ ఎస్సీలలో ఉన్న అన్ని కులాలలకు రిజర్వేషన్లు అందాలని ఆశించాడు కానీ గత డెబ్బై ఏళ్లుగా ఆ రిజర్వేషన్లు కొంత మందికే పరిమితం అయ్యాయని అన్నారు.అందువల్ల ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు లభించి అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని అన్నారు.కనుక ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎవ్వరు వ్యతిరేకించవద్దని అన్నారు.భారత రాజ్యాంగం సామాజిక న్యాయాన్ని కోరుతుందని,సుప్రీం కోర్టు తీర్పు కూడా సామాజిక న్యాయానికి అద్దం పడుతుందని అన్నారు.అలాంటి రాజ్యంగ స్పూర్తి కలిగిన తీర్పును మాయావతి,చిరాగ్ పాశ్వాన్,రాందాస్ అథవలే వ్యతిరేకిస్తూ రిజర్వేషన్ల దోపిడికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు.వర్గీకరణను వ్యతిరేకిస్తూ కోట్లాది మంది ప్రజల హృదయాలను గాయ పరుస్తున్నారని అన్నారు.వీరికి అంబేద్కర్ పేరును పలికే అర్హత లేదని వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరగకపోతే మాల,మాదిగ,ఉప కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరుగుతాయని,వర్గీకరణ అమలు జరగడం ద్వారా సమన పంపిణితో అన్ని కులాల మధ్య ఐక్యత సాధ్యమవుతుందని అన్నారు.కాబట్టి ఇకనైనా వర్గీకరణ వ్యతిరేక ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.త్వరలో హైదరాబాద్ లో రాబోతున్న వర్గీకరణ విజయ సారథి మంద కృష్ణ మాదిగ స్వాగతం పలకడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్ స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో మన ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వచ్ఛదనం - పచ్చదనం నిన్నటి నుండి ప్రారంభించడం జరిగింది.పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ నే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమం ఆగస్టు 9వ తేదీ వరకు ప్రతి గ్రామంలోనూ, ప్రతి పట్టణంలోనూ నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మహిళలు,యువజన సంఘాలు,వార్డు కమిటీల సభ్యులతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి పారిశుద్ధ్యం,మొక్కల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత,సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు అని అన్నారు.మెదక్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యలయాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, బస్టాపుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు జరుపుతారు త్రాగునీరు, వర్షపు నీటి సంరక్షణ మురుగు గుంతల పూడ్చివేత,తాగునీటి వనరుల శుభ్రత,కోఆర్డినేషన్, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు అని అన్నారు. మెదక్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ విప్లవ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రచార కార్యక్రమాలు సర్వే నిర్వహిస్తార. ప్రభావిత ప్రాంతాల్లో ఇంటెన్సివ్ క్లీనింగ్ యాంటీ లార్వా ఫామింగ్ వంటి చర్యలు చేపడతారు ప్రతి ఇంటికి మునగా కరివేపాకు,వేప,మామిడి, ఉసిరి, నేరేడు, చింత,దానిమ్మ వంటి పళ్ళు ఔషధ గుణాలు కలిగి ఉన్న మొక్కలను పంపిణీ చేస్తారు అని చెప్పారు.కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధిరాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సభ్యులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పచ్చదనం స్వచదనం కార్యక్రమాలు నిర్వహిస్తారు ఇందులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు అని తెలిపారు.అలాగే ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బైరం కుమార్ మాట్లాడుతూ ఈకార్యక్రమంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు.

# విధి కుక్కల దాడిలో 81 గొర్రె జీవాలు మృతి.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(6).వీధి కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలను పరిశీలించి గొర్రెల కాపరులను పరామర్శిస్తున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలో నంగి చంద్రయ్య నంగి కొమురయ్య చెందిన గొర్రెల మందపై అర్ధరాత్రి వీధి కుక్కలు దాడి చేసి 81జీవాలను చంపాయని దీనితో గొర్రెల కాపర్లు 10 లక్షల రూపాయల నష్టపోయారని తెలిపారు సంవత్సరంలో రెండవసారి గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయని అప్పుడు 40 జీవాలు చనిపోయాయని దీనితో పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువై గొర్రెల మందల పై దాడులు చేస్తూ గొర్రెలను చంపుతున్నాయని దీనితో గొర్రెల కాపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అంతేకాకుండా గ్రామాలలో స్వైర్య వ్యవహారం చేస్తూ జనాలపై కూడా దాడులు చేసి గాయపరుస్తున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కుక్కలు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్ల రమేష్ ఇరుమల్ల మల్లేశం , అల్ల నర్సయ్య, కొమురయ్య,చంద్రయ్య,ఓజయ్య తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక ముదిరాజు సంఘం అధ్యక్షుడిగా మాడబోయిన రాజు



దుబ్బాక:ఆగస్టు01,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ ముదిరాజు సంఘం ఎన్నికలు గురువారం రసవత్తరంగా జరిగాయి. మాడబోయిన రాజు రెండోసారి అధ్యక్షుడిగా గెలుపొం దారు. 302 ఓట్లకు 295 పోలయ్యాయి. 207 ఓట్లు రాజుకు, 86 ఓట్లు దేవుని ఉపేందర్ కు రాగా, 2 ఓట్లు చెల్లలేదు. 121 ఓట్ల మెజార్టీతో రెండోసారి అధ్యక్షుడిగా మాడబోయిన రాజు గెలుపొందాడు.ఎన్నికల ఇన్చా ర్జిగా కేసుగారి రాములు, దేవుని శ్రీనివాస్, దేవుని భాస్కర్ వ్యవహరించారు.దేవుని రాజు, తోట్ల మల్లయ్య, చింతకింది నర్సింలు, పర్స రవీందర్, గాండ్ల బాలనర్సయ్య, జంగిటి మల్లయ్య, మాడ వైన యాదగిరి, దేవుని లక్ష్మయ్య పాల్గొన్నారు.

# పాత కలెక్టరేట్ వద్ద ఈనెల 13న పాత వాహనాలు బహిరంగ వేలం.

**-జిల్లా కలెక్టర్ పేరిట చాన్ కట్టాలి.**



వేలం పద్ధతిన అమ్మడం జరుగుతుంది అన్నారు. ఆర్టీవో అధికారి వెంకటస్వామి పర్యవేక్షణలో అనుమతి ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:మెదక్ కలెక్టరేట్ కి సంబందించిన (07) ఫోర్ వీలర్ వాహనాలను పాత వాహనాలు ఈ - ఆక్షన్ ద్వారా బహిరంగ వేలం (1,82,000/- రూపాయల ప్రాథమిక ధర నిర్ణయించి) నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ వాహనాలు ఈ నెల13 తేదీన బహిరంగ వేలం పద్ధతిన అమ్మడం జరుగుతుందన్నారు. ఆసక్తి కల వారికి మెదక్ పాత కలెక్టరేట్ కార్యాలయం (పిల్లికోట్యాల్) నందు గల ఈ వాహనాలను పరిశీలనకై తేదీ 06.08.2024 నుండి 12.08.2024 మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా ఆర్టీవో అధికారి వెంకటస్వామి పర్యవేక్షణలో (9346586889) అనుమతించబడుతుందని వివరించారు. తదుపరి తేదీ 12.08.2024 మధ్యాహ్నం 1 గంటల లోపు రూపాయలు 50,000/- (అక్షరాలా యాభై వేలా రూపాయలు) ఈ ఎం డి జిల్లా కలె క్టర్ మెదక్ పేరున చెల్లించి అదే వెబ్సైట్ నందు తేదీ 13.08.2024 నాడు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు జరిగే ఈ వేలం నందు పాల్గొనగలరని చెప్పారు. ఇతర వివరాలకై ttps:// auction.telangana.gov.iఅనందు గల ఆక్షన్ ID : 28721. కాంటాక్ట్ నెం. 7337445545 / 6309339690 / 7337445546 / 9912756216 లను సంప్రదించగలరని పేర్కొన్నారు.

# అర్హులైన రైతులందరూ రైతు భీమా చేసుకోవాలి.

**-జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ రైతులను కోరారు.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:జూన్ 28 తారీకు లోపు పట్టా పాస్ పుస్తకం పొందినటువంటి రైతులు తప్పనిసరిగా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు మంగళవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి రుణమాఫీ సంబంధించిన గ్రీవెన్ సెల్,రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ మాట్లాడుతూ రైతు బీమాతో రైతుల కుటుంబాలకు దీమా కలుగుతుందని ఏదైనా అనివార్య కారణాలవల్ల కుటుంబ పెద్ద అయినటువంటి రైతు మరణించినట్లయితే అతని కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. రైతు బీమా చేసుకోవడానికి రైతు రూపాయి ఖర్చు లేకుండా దరఖాస్తు చేసుకొనవచ్చు రైతు తరఫున ప్రభుత్వమే ప్రీమియంను ఎల్ఐసి వారికి అందిస్తుంది రైతు బీమా దరఖాస్తుకు ఈనెల 5 వరకు మాత్రమే గడువు ఉండేది కానీ క్షేత్రస్థాయి నుండి వచ్చిన అభ్యర్థన మేరకు ఈనెల ఏడవ తారీఖు వరకు రైతు బీమా దరఖాస్తుకు ప్రభుత్వం గడువు పెంచింది కావున ఇప్పటివరకు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణాధికారికి పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ మరియు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వెంటనే దరఖాస్తు ఫారం తో పాటుగా అందజేయాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను కోరారు జిల్లావ్యాప్తంగా 14495 రైతులకు గాను 8733 మంది రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇంకా జిల్లావ్యాప్తంగా 5,762 మంది రైతులు బీమా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. వీరు వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి పైన పేర్కొన్నటువంటి దరఖాస్తు ఫారములను అందజేయాల్సిందిగా రైతులకు సూచించడం జరిగింది. రేపటితో ఈ గడువు ముగియనుంది కావున రైతులు వెంటనే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణతో పాటుగాూ. వ్యవసా యవిస్తీర్ణాధికారులు స్రవంతి,సాయికృష్ణ,తేజస్విని, రాజు రైతులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

**-655 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్, సెల్ ఫోన్ స్వాధీనం**



వివరాలు వెల్లడించిన డిఎస్పి ఉమామహేశ్వర రావుతెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద సోమవారం సాయంత్రం మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న ఆలకుంట రాజేష్ అనే యువకుడిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు మెట్పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర రావు తెలిపారు. మంగళవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడి వద్ద నుండి 655 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోరుట్ల మండలంలోని జోగినిపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట రాజేష్, అలియాస్ చందు, వయసు 19 సంవత్సరాల యువకుడు వడ్డెర కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దాని ద్వారా వచ్చే సంపాదన జల్సాలకు సరిపోక ఇంకా సంపాదించాలనే దురాలోచనతో తక్కువ ధరకు నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి, కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాలలో గంజాయి తాగే అలవాటు ఉన్న యువతకు ఎక్కువ ధరకు అమ్ముతూ లాభాలు గడిస్తున్నాడు. సోమవారం రోజు సాయంత్రం రాజేష్ తన వద్ద ఉన్న గంజాయిని కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాలలో యువతకు అమ్మడం కోసం తన మోటార్ సైకిల్ మీద వస్తున్నాడనే పక్కా సమాచారంతో జగిత్యాల ఎస్పి ఆదేశాల మేరకు మెట్పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో కోరుట్ల సురేష్ బాబు, ఎస్సైలు ఇ.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండవ ఎస్సై కె.శ్వేత తన సిబ్బంది సాగర్, సత్తయ్య, శ్రీనివాస్, ఎల్లయ్యలతో కలిసి పైడిమడుగు గ్రామ శివారులో నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 655 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ, పరిసర గ్రామ ప్రజలు ఎవరు కూడా చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా గంజాయి త్రాగిన, కొన్నా, విక్రయించిన్నా చట్టరీత్యా కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి గురించి ఎవరైనా సమాచారం తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కె.శ్వేత, పోలీస్ సిబ్బందిని జగిత్యాల ఎఎస్పి, మెట్పల్లి డిఎస్పీలు అభినందించారు. ఈ సమావేశంలో కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సైలు ఇ.కిరణ్ కుమార్, కె.శ్వేత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని 12,వ వార్డు కౌన్సిలర్ మొలుమూరి అలేఖ్య అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని 12,వ వార్డు కౌన్సిలర్ మొలుమూరి అలేఖ్య ఆధ్వర్యంలో వార్డ్ సభ్యుల సమావేశం నిర్వహించి, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మదన్, ఆర్పీ లావణ్య వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ప్రధానోపాధ్యాయులు బల్ల శ్రీనివాస్**




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 06:ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నష్టపోతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే తెలంగాణ ప్రజలు బాగుపడతారని ఆ దిశగా ఉద్యమించిన మహానేత అని ప్రధానోపాధ్యాయులు బల్ల శ్రీనివాస్ అన్నారు. చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరూ జయశంకర్ సార్ సూచించిన మార్గంలో ప్రయాణించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణను కాపాడుకోవాలనే దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు. మలిదశ ఉద్యమానికి పునాది వేసిన జయశంకర్ సార్ స్ఫూర్తి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, చంద్రశేఖర్ రావు, కృష్ణమూర్తి, లింగాచారి,మలిపెద్ది రామకృష్ణ, కాంతి కృష్ణ, మమత అరుణ,సాజిదాబేగంలు పాల్గొన్నారు.

# మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలుకి ఘన స్వాగతం పలికిన రామాయంపేట బిఆర్ఎస్ నాయకులు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6: ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికిన రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లెజితేందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు,, పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం,రమేష్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,05 : వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని సాయిరాంపుర కాలనీలో మంగళవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బొమ్మెన జలంధర్, ఇంద్రాల మల్లేశం, గోగులకొండ జగదీశ్, వనతడుపుల రమణ, లక్కాకుల సద్గురు, రాధారపు సత్యనారాయణ, ఉప్పులుటి రాఘవులు, విజయ్, సంకోజి రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలి

**-కలెక్టర్ సిక్తా పట్నాయక్.**






తెలంగాణ కెరటం,నారాయణపేట ప్రతినిది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. స్వచ్ఛదనం- పచ్చదనం లో భాగంగా రెండో రోజైన మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తపల్లి మండలం భూనేడు గ్రామపంచాయతీని సందర్శించిన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా మార్చాలనే సంకల్పంతో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిందని ఇంతటి మంచి కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామానికి తమ సేవలను అందించాలని కోరారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని రెండవ రోజు భూనీడ్ గ్రామ పంచాయతీ లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమాన్ని 5 రోజుల పాటు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. మంగళవారం నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తమ ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులలోని నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగేహా విలేజ్ న్యూట్రిషన్ డే జరుపుకుంటున్నారా ? లేదా ఫీవర్ సర్వే అయిందా అని కలెక్టర్ ఆశావర్కర్ల ను అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించిన వివరాలు రిజిస్టర్ నమోదుహా చేయాలన్నారు. విలేజ్ న్యూట్రిషన్ డే సందర్భంగాహా నిర్వహించవలసిన సేవలను వారికి గుర్తు చేశారు. అంతకు ముందు కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రాంగణంలో మొత్తం మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుదర్శన్, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జయశంకర్ "జయంతి"




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య ఆధ్వర్యంలో కీర్తి శేషులు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ టి.దేవన్నతో పాటు అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్, ఇంగ్లీషు సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్, కామర్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జీ మనోజ్ కుమార్, పొలిటికల్ సైన్స్ కామర్స్, కంప్యూటర్ లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్ తదితరులు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర పితామహుడు డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**



32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణతెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ వార్డు ప్రజలకు ఇంటింటికి గులాబీ మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నిలువ ఉన్న నీటిని తొలగించాలని అన్నారు. నీటి నిలువల వల్ల దోమలు తయారై డెంగ్యూ,.మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 32,వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మినారాయణ, వార్డు ఇంచార్జ్ మోప్మా సీఈఓ గంగారాణి, ఆర్పి వసంత రాజ్ కుమార్ స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# స్వచ్ఛధనం పచ్చదనం అందరి భాధ్యత



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 06:స్వచ్ఛదనం పచ్చదనం అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ట్యాంక్ లను శుభ్రం చేయడం, స్థానిక కుడి చెరువు కట్టపై గడ్డి తొలగింపు కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, మున్సిపల్ కమీషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, కృష్ణ, అంగన్వాడీ లు, ఆశా వర్కర్లు,ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారి, వంట సిబ్బందిపై వేటు.

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**


PROCEEDINGS OF THE DIST.EDUCATIONAL OFFICER, NAGARKURNOOL
Present; Dr.M.Govinda Raju, M.Sc., M.Ed.,M.Phil.,Ph.D.

Proc.Rc.No.B2/1204/KGBV/2024, Dated.05.08.2024

Sub:- KGBV Estt. – Serving of Unhygienic food to KGBV Students - Food Contamination occurred – Termination of the services of Special Officer and Contract staff of KGBV Pentlavelly for the negligence of their duties –Orders – Issued.

Ref:- 1. DEO. Nagarkurnool and GECO Gender Equity Coordinator, FAO Enquiry report. Date 5.8.2024.
2. Note Orders of the Collector & the Dist.Magistrate, Nagarkurnool Dt.5.8.2024.
3. Director School Education & Ex-Officio State Project Director Proc.Rc.No. 1479/SS/T9/KGBV/2022, Dt.05.09.2023.

****

Order:

Vide references 1st and 2nd cited Smt.M.Swapna, Special Officer, KGBV. Pentlavelly and 5 contact staff have grossly neglected their legitimate duties due to which food contamination occurred and several KGBV Pentlavelly students have joined in the hospital.

Hence the services of Smt.M.Swapna, SO, KGBV. Pentlavelly and The following Cooking staff serving unhygienic food causing food contamination. The Special Officer and cooking staff are terminated due to ill health conditions to the students.

1. Smt. M. Krishnamma, Head cook
2. Smt. K.Rani, Asst. Cook
3. Smt. V.Radhamma, Asst. Cook
4. Smt. G. Indira, Asst. Cook
5. Smt. D. Alivelu, Asst. Cook

Saleha Begum, Contract Resident Teacher Hindi kept FAC Special Officer, KGBV Pentlavelly in place of M.Swapna.

The Mandal Education Officer, Pentlavelly is instructed to take necessary steps to take the ad-hoc / alternative services immediately with the three men committee to curb the inconvenience at the KGBV Pentlavelly.

Dist. Educational Officer & DPO, SS
Nagarkurnool


Copy to
The individuals through special officer.
Copy to the Collector & Dist. Magistrate, Nagarkurnool for information
Copy to the SPD, SS, Telangana, Hyderabad for information

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గత రెండు రోజులుగా విద్యార్థినిల అస్వస్థత ఘటనకు బాధ్యులైన ప్రత్యేక అధికారి, వంట మనుషులపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని వివిధ రకాల గురుకులాలు, కేజీబీవీల్లో పనిచేసే సిబ్బంది, విధి నిర్వహణల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నిన్న జరిగిన సంఘటనలో విద్యార్థినిలకు అందించే ఆహార విషయంలో పాఠశాల ప్రత్యేక అధికారి(ప్రిన్సిపాల్) ఏం స్వప్న, వంట మనుషుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేజీబీవీ ప్రత్యేక అధికారి, వంట సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ప్రత్యేకాధికారి ఎం. స్వప్న, వంట సిబ్బంది ఎం కృష్ణమ్మ, కే రాణి, వి రాధమ్మ, డి అలివేలు లను కాంట్రాక్టు ఉద్యోగం నుంచి తొలగిస్తూ డీఈవో గోవిందరాజులు ఉత్తర్వులు జారీచేశారు. విద్యాలయంలో పెంట్లవెల్లి కేజీబీవీలో హిందీ సి ఆర్ టిగా పనిచేస్తున్న సలహే బేగం కు ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

# బ్యాంకులో బ్రోకర్ల పెత్తనం... రైతుల నుంచి ఖాళీ ఓచర్లపై సంతకం






తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ "ప్రభుత్వం మంచి ఉద్దేశంతో రైతులకు రుణమాఫీ చేస్తే రైతులకు మాఫీ అయిన డబ్బులు మొత్తం అందడం లేదు. బ్యాంకుల్లో బ్రోకర్లను పెట్టుకొని రైతులకు మోసం చేస్తున్నారు. బ్యాంకు అధికారులు బ్రోకర్లు కుమ్మక్కై రైతుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు . రైతులకు అవగాహన లేకపోవడంతో మరింత బ్యాంక్ అధికారులు మరింత రెచ్చిపోతున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో రెండు ఎస్ బి ఐ బ్యాంకులు ఉన్నాయి. ఒకటి మంజీరా బ్యాంకు ఉంది. శివాజీ చౌక్ , మరొకటి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసం సమీపంలో ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి. శెట్కేర్ పెట్రోల్ పంప్ ఎదురుగా మంజీరా బ్యాంకు ఉంది. రుణమాఫీ కొచ్చిన రైతులకు బ్యాంకు అధికారులు బ్రోకర్లు కొమ్ముకు రుణమాఫీ కోసం వచ్చిన రైతుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. రైతులు నేరుగా బ్యాంక్ అధికారుల వద్దకు వెళ్లి ఆ వ్యక్తిని తీసుకొని రా... స్వయంగా బ్యాంక్ అధికారులే రైతులకు అంటున్నారు. బ్యాంకు అధికారులు బ్రోకర్లు కుమ్మక్కై రైతు వద్ద కాళీ ఓచర్ల పైన సిగ్నేచర్ తీసుకొని డబ్బులు మీ అకౌంట్లో వేస్తాము వెళ్లిపొండి అని అంటున్న బ్యాంకు అధికారులు. వోచర్లపై ఎన్ని డబ్బులు రాస్తారో.. తెలియని పరిస్థితి మాకు ఏం తెలవదానికి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు నిజాయితీగా ఫామ్స్ తీసుకొని వస్తే అతని వద్ద ఫామ్స్ తీసుకోవడం లేదు. ఎవరైనా ప్రభుత్వం రుణమాఫీ చేసిన బ్యాంక్ అధికారులు ఎన్ని డబ్బులు ఇస్తే అన్ని తీసుకొని వెళ్తున్నారు. గట్టిగా మాట్లాడితే నీది పాత బకాయి ఉందని చెప్తున్నారు. లేకపోతే రెండు నెలల తర్వాత బ్యాంక్ రావాలని స్వయంగా బ్యాంక్ అధికారులే తెలుపుతున్నారు. బ్యాంక్ అధికారులు సూచించినట్లు బ్రోకర్లు ఒక్కొక్క రైతు వద్ద ఎకరం 1000 నుంచి 1500 వరకు వసూలు చేసిదోపిడీ చేస్తున్నా రు. బ్యాంకు అధికారులు ఒకరి పేరు నుంచి మాఫీ జరిగితే ఇంకొకరికి డబ్బులు ఇచ్చిన సంఘటన కూడా ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయి. బ్యాంకులో ప్రతిరోజు ఉన్న వారే ఉండడంతో రైతుల రోజు వచ్చి తిరిగిపోతున్నామని బ్యాంక్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. బ్యాంక్ అధికారులు రుణమాఫీ అయినట్టు మెసేజ్ వచ్చినా డబ్బులు మాత్రం ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఊరికి ఒక బ్రోకర్ ను పెట్టుకొని బ్యాంకు అధికారులు రైతు బ్యాంకుకు వచ్చి ఫీల్డ్ ఆఫీసర్ల లోన్ కడతానని అడిగిన మీ ఊళ్లో ఉన్న బ్రోకర్ ను సంప్రదించండి అని ఫీల్డ్ ఆఫీసరే రైతులకు సలహా ఇస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన వ్యక్తి అత్తగారు నారాయణఖేడ్ లోనే ఉంటూ కొన్ని బ్యాంకుల్లో కంప్యూటర్ రిపేర్లు చేస్తూ బ్యాంక్ అధికారులకు దగ్గర అయినాడు. నారాయణఖేడ్ పట్టణంలోని ఖర్చు గుత్తి రోడ్ లో ఎస్బిఐ బ్యాంకులో ఉంటూ లోన్లు ఇప్పిస్తున్నాడు. బంగారం పట్టివేత..అందులోనే కారు లోన్ తీసుకొని, హౌసింగ్ తో పాటు ఇతర లోన్లు ఇప్పిస్తున్నాడు. బ్యాంకులోనే లోన్ తీసుకొని జనరేటర్ ను ఉంచాడు.

ఒకప్పుడు బ్రోకర్లు అంటే ఆర్టీవో, ఎమ్మార్వో ఆఫీసు వద్ద ఉండేవారు. కానీ ఇప్పుడు నారాయణఖేడ్ ఎస్ బి ఐ,లు బ్యాంకుల్లో ఉన్నారన్నారు. రైతు బ్యాంకుకు వచ్చి లోన్ కడుదాం అన్న ముందు బ్రోకర్నే సంప్రదించమని బ్యాంకు అధికారులు సూచిస్తున్నారు. అసలు రైతుకు ఫీల్డ్ ఆఫీసర్ ఎవరో మేనేజర్ ఎవరో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోన్ కట్టిన తీసుకున్న బ్రోకర్ తోనే నడుస్తున్న బ్యాంకులు ప్రభుత్వం. కానీ దీనిపై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సరియైన నిఘా పెట్టి ప్రభుత్వం నుంచి రుణ మాఫీ అయిన రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రైతులు కోరుకుంటున్నారు. సామాజిక కార్యకర్త కొఠారి నర్సింలు, సిపిఐ నాయకులు సాత్వి చిరంజీవిలు బ్యాంక్ అధికారులకు నిలదీశారు. రైతుల రుణమాఫీ కోసం వస్తే పట్టించుకోవడంలేదని అన్నారు.

రోజు తిరిగి వెళుతున్నామని అక్కడ బ్రోకర్లు చెప్పితే తప్పు లోని రికవర్ కావడం లేదని అన్నారు. బ్యాంకుల్లో బ్రోకర్ల దందా ఆపివేయాలని గతంలో ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-నేటికీ అందని రైతు భరోసా నిధులు**

**-బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టంగారి రమేష్ రెడ్డి**



దుబ్బాక:ఆగస్టు06,(తెలంగాణ కెరటం)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రైతు భరోసా పేరుతో సాగుకు ఆర్థిక సాయం అందిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీజేపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టంగారి రమేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. రైతుబంధు పేరిట ఏడాదికి రూ.10 చొప్పున గత ప్రభుత్వం ఇస్తే దాన్ని రైతు భరోసా పేరుతో అందిస్తామని చెప్పి నేటికీ రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. కౌలు రైతులకు ఇస్తానన్న రూ. 12500లు వెంటనే విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం రూ. 15 వేల రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే ఎంతో మంది రైతులు పెట్టుబడి సాయం కింద డబ్బులు అందక అయోమయానికి గురవుతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, లేని పక్షంలో బీజేపీ కిసాన్ మోర్చ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందని బీజేపి కిసాన్ మోర్చ్ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టంగారి రమేష్ రెడ్డి హెచ్చరించారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మహమ్మద్ ముస్తఫా జన్మదిన వేడుకలు.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(6)దూల్మిట మండలం జాలపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మహమ్మద్ ముస్తఫా జన్మదిన సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి ముస్తఫా కు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్తఫా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు జనగామ సోషల్ మీడియా ఇంచార్జ్ రాజు, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, జనగామ నియోజకవర్గ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా వారికి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్తుతెలియ మగ వ్యక్తి శవం లభ్యం.






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:దుద్దెడ గ్రామ శివారులో కలెక్టరేట్ సమీపంలో హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి రోడ్డు పక్కన చెట్లలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి శవమును గుర్తించనైనది త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. వ్యక్తి అందాజ 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు, ముఖం గుర్తుపట్టడం వీలు లేకుండా కుళ్ళిపోయి, దుర్వాసన వస్తున్నదనీ. మృతుడికి కొద్దిగా గడ్డం పెరిగి ఉండి ఎరుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ డ్రాయర్ కలదు. మృతుడికి సంబంధించిన ఏలాంటి ఆనవాళ్లు మరియు మరణానికి గల కారణాలు తెలియరాలేదు. గుర్తుతెలియని మృతుడి ఆచూకీ తెలుసుకొనుటకు గాను శవమును సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపర్చమైనది. ఎవరైనా గుర్తుపట్టినచో సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులను సంప్రదించగలరు. ఏదైనా ఆచూకీ తెలిసినవారు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ గారి సెల్ నెంబర్ 871266 7317 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

# మున్సిపల్ కార్మికురాలు అంతిమయాత్రలో పాల్గొన్న చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ కమిషనర్ సుజాత



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6:కామారెడ్డి మున్సిపల్ కార్మికురాలు సాని టేషన్ విభాగంలో పని చేసే భజన కంటి లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మరియు మున్సిపల్ కమిషనర్ సుజాత పాల్గొన్నారు పూలదండ వేసి చైర్ పర్సన్ ఆర్థిక సాయం చేయడం జరిగింది మున్సిపల్ ఆఫీస్ నుండి మట్టి ఖర్చులు అందించడం జరిగింది మాట్లాడుతూ మున్సిపల్ కార్మికురాలు మరణించడం వలన ఆ కుటుంబానికి అండగా ఉంటామని అలాగే వాళ్లకు రావలసిన బెనిఫిట్స్ ఇప్పిస్తామని ఇంట్లో ఒక్కోళ్లకు ఉద్యోగం కల్పిస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు కార్యక్రమంలో కౌన్సిలర్లు పాత శివ కౌన్సిలర్ వంశీ మరియు మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనర్సు మహబూబ్ జిల్లా ఉపాధ్యక్షులు కాట్రియాల ప్రభు మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# శ్రావణమాసం నో నాన్ వెజ్-సైంటిఫిక్ రీజన్ ఇదే.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6 :శ్రావణ మాసంలో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సనాతన ధర్మాన్ని పాటిస్తూ చాలామంది ఈ నెలలో మాంసాహారాన్ని దూరంగా ఉంటారు. దీనికి పలు సైంటిఫిక్ రీసన్స్ ఉన్నాయి. శ్రావణమాసం వర్షాకాలంలో వస్తుంది. ఈ సమయంలో కోళ్లు, ఇతర జంతువులకు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఇటు సూర్య రష్మి తక్కువగా ఉండడంతో శరీరంలో జీర్ణశక్తి, రోగనిరోధక శక్తి మందగిస్తుంది. ఇలాంటప్పుడే మాంసం తినడంతో జీర్ణశక్తి సమస్యలు తలెత్తుతాయి. అందుకే శ్రావణమాసంలో నో నాన్ వెజ్ అంటున్నారు నిపుణులు.

# కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(6). దూల్మిట్ట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల సాయిలు తండ్రి ఇటీవల మరణించిన సందర్భంగా నాడు అందుబాటులో లేని కారణంగా నేడు వారి సొంత గ్రామమైన తోర్నాల గ్రామానికి విచ్చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పరామర్శించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు తుషాలపురం బాలయ్య గారి ఇంటి వద్ద కార్యకర్తల బాగోగులు,మరియు అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజా పాలనలో ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవి మరియు మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, బేక్కల్ దేవస్థాన కమిటీ చైర్మన్ చొప్పరి మల్లేశం, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ పల్య శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్, నాయకులు ముస్త్యాల మనోహర్, దాసరి శ్రీకాంత్, వివిధ గ్రామాల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా, పచ్చగా ఉండాలి.

**-అదనపు కలెక్టర్ కె. సీతారామారావు.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):పక్కా ప్రణాళికతో స్వచ్ఛ తనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జూపల్లి గ్రామం, కల్వకుర్తి పట్టణంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. అధికారులతో కలసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూప్రతి ఇల్లు గ్రామం పట్టణం స్వచ్ఛ దనంతో పచ్చగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇంటిని స్వచ్ఛంగా ఉంచుకున్నట్లే ప్రతి వాడను గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్యూలును ఆయన పరిశీలించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మిషన్ భగీరథ త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మునిసిపల్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, తదితరులు ఉన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట డివిజన్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లుగా మరియు పిఎస్ హెచ్ఎం లుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను మంగళవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి ప్రమోషన్ కొరకు ఎదురుచూస్తూఉపాధ్యాయులు ఎంతో విసిగి పోయారని ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం ప్రమోషన్లు మరియు బదిలీలు చేపట్టి ఉపాధ్యాయ వర్గంలో ఆనందాన్ని నింపిందని ఇంకా విద్యారంగ సమస్యల సాధనకు ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరడం జరిగింది ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలని కోరారు.

పెండింగ్ లో ఉన్న ఐదు కరువు భత్యాలను, అలాగే పిఆర్సి గడువు అయిపోయినందువల్ల తక్షణమే పిఆర్సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన వారిలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాము, గజేంద్ర శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్లుగా ప్రభాకర్ రెడ్డి, రమేష్,అశోక్ రెడ్డి, హరిలాల్, పారిజాత, బాలమణి, నాచ ఉన్నారు తపస్ నాయకులు పెంట్యా నాయక్ అరవింద్ రావు, జగదీశ్వర్, రాంగోపాల్ గౌడ్, రమేష్, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, సతీష్, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కె ఆర్ కె సన్ షైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన కౌన్సిలర్ సలీం





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6:కామారెడ్డి పట్టణ ఇంద్రనగర్ కాలనీలో కె ఆర్ కె సన్ షైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించబడింది. ఇందులో మహిళలకు వృత్తి విద్య కోర్సులు నేర్పించబడును, ముఖ్యంగా టైలరింగ్, మెహేంది డిజైనింగ మరియు బ్యూటిషన్ నేర్పించబడును. ఇట్టి కార్యక్రమాను కె ఆర్ కె సన్ షైన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఖలీల్ మరియు ఇంద్రానగర్ కౌన్సిలర్ సలీం ప్రారంభించారు మహమ్మద్ ఖలీల్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు వృత్తి విధులు ఎంతో అవసరమని వీటివలన వారిలో ఒక విశ్వాసం ఏర్పడుతుందని దీనివలన వారు తమ కాళ్లపై తమ నిలబడి మరియు వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయగలరు, ఇలాంటి మరెన్నో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు అవసరమని వీటిని ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని కొనియాడారు.

ప్రతి ఒక్క మహిళ వృత్తి విద్యలు నేర్చుకోవడం వలన తమ కుటుంబంతో పాటు ఈ సమాజాభివృద్ధిలో ఎంతో ప్రముఖ పాత్ర వహిస్తారని తెలిపారు.....

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net